జిల్లాకు రెండు విప్ పదవులు



బొలిశెట్టి శ్రీనివాస్

బొమ్మిడి నాయకర్

భీమవరం: జిల్లాకు రెండు విప్ పదవులు దక్కాయి. ఆ రెండూ జనసేన ఎంఎల్‌ఎలకు దక్కడం విశేషం. కూటమి ప్రభుత్వం ఏర్పడ్డాక మంత్రివర్గ ఏర్పాటులో ఏలూరు, పశ్చిమగోదావరి జిల్లాలకు ఒక్కో మంత్రి పదవి దక్కింది. తర్వాత నామినేటెడ్ పదవుల జాబితాలు రెండు దఫాలుగా ప్రకటించినా ముఖ్యులకు ఇంకా పదవులు దక్కలేదు. ఈ క్రమంలో జిల్లాకు రెండు విప్ పదవులు దక్కడం, ఆ రెండూ జనసేనకు కావడం చర్చనీయాంశమైంది. జనసేనకు చెందిన తాడేపల్లిగూడెం ఎంఎల్‌ఎ బొలిశెట్టి శ్రీనివాస్, నరసాపురం ఎంఎల్‌ఎ బొమ్మిడి నాయకర్‌కు విప్ పదవులు దక్కాయి. గత టిడిపి ప్రభుత్వ హయాంలో శాసనమండలిలో అంగర రామ్మోహన్‌కు, శాసనసభలో దెందులూరు ఎంఎల్‌ఎ చింతమనేని ప్రభాకర్‌కు విప్ పదవులు దక్కాయి. అయితే ఈసారి టిడిపి ఎంఎల్‌ఎలు ఎవరినీ ఆ పదవులు వరించలేదు.

అట్టహాసంగా గోపీమూర్తి నామినేషన్

కాకినాడలో ఉద్యోగ, ఉపాధ్యాయుల ర్యాలీ

ఉద్యోగ, ఉపాధ్యాయ, ప్రజా సంఘాల భారీ ర్యాలీ

అడుగడుగునా మద్దతుదారుల స్వాగతం

ప్రజాశక్తి - కాకినాడ ప్రతినిధి

ఉమ్మడి ఉభయ గోదావరి జిల్లాల టీచర్స్ ఎంఎల్‌సి స్థానానికి పిడిఎఫ్ అభ్యర్థిగా బొర్రా గోపీమూర్తి సోమవారం అట్టహాసంగా నామినేషన్ వేశారు. ఉద్యోగ, ఉపాధ్యాయ, ప్రజాసంఘాల ఆధ్వర్యాన భారీ ర్యాలీగా వచ్చిన ఆయన కలెక్టరేట్‌లోని రిటర్నింగ్ అధికారికి నామినేషన్ పత్రాలను అందజేశారు. ఆయన వెంట పిడిఎఫ్ ఎంఎల్‌సిలు కెఎస్.లక్ష్మణరావు, ఇళ్ల వెంకటేశ్వరరావు (ఐవి) ఉన్నారు.

మాట్లాడుతున్న ఎంఎల్‌సి అభ్యర్థి గోపీమూర్తి

ఉమ్మడి తూర్పు, పశ్చిమగోదావరి జిల్లాల నుంచి కార్యకర్తలు, నాయకులు, అభిమానులు పెద్దసంఖ్యలో గోపీమూర్తి నామినేషన్‌కు తరలొచ్చారు. ఉదయం 7.30కు భీమవరం నుంచి ర్యాలీగా బయలుదేరి డాక్టర్ బిఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా రావులపాలెం, మండపేట, రామచంద్రాపురం మీదుగా ఉదయం 11.30 గంటలకు ఆయన కాకినాడ చేరుకున్నారు. స్థానిక అన్నమ్మ ఘాటీ నుంచి ర్యాలీగా బాలాజీ చెరువు సెంటర్ మీదుగా మధ్యాహ్నం 12 గంటలకు కలెక్టరేట్‌కు చేరుకున్నారు. నామినేషన్ అనంతరం కలెక్టరేట్ సమీపంలో యుటిఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు ఎన్.వెంకటేశ్వర్లు అధ్యక్షతన బహిరంగ సభ నిర్వహించారు. ముఖ్యఅతిథి ఎంఎల్‌సి కెఎస్.లక్ష్మణరావు మాట్లాడుతూ షేక్ సాబ్జీ అకాల మరణంతో ఉప ఎన్నిక అనివార్యమైందన్నారు. గోపీమూర్తిని గెలిపించుకోవడం ద్వారా సాబ్జీకి ఘనమైన నివాళులర్పించాలన్నారు. కాకినాడలో త్వరలో జరగనున్న యుటిఎఫ్ స్వర్ణోత్సవాలకు ఈ గెలుపును కానుకగా ఇవ్వాలని కోరారు. శాసనమండలి పునరుద్ధరించాక 16 స్థానాలకు ఎనిమిది స్థానాల్లో యుటిఎఫ్ బలపరిచిన అభ్యర్థులను నిలిపిందన్నారు. నాడు గెలుస్తారో లేదో తెలియని సమయంలో కూడా ఏడు స్థానాల్లో విజయం సాధించామన్నారు. దీనికి కారణం యుటిఎఫ్ కార్యకర్తలు, అభిమానులు అన్నారు. 2007లో పిడిఎఫ్‌గా ఏర్పడ్డాక గత 17 ఏళ్లలో 13 మంది గెలుపొందిన చరిత్ర పిడిఎఫ్‌కే ఉందన్నారు. గోపీమూర్తిని కూడా గెలిపించుకుని బలాన్ని చాటాలన్నారు. 2006లో కాంట్రాక్టు ఉద్యోగుల అసోసియేషన్ ఏర్పడటానికి పిడిఎఫ్‌నే కారణమన్నారు. పిడిఎఫ్ ఎంఎల్‌సిల పోరాటం వల్లే కాంట్రాక్టు సిబ్బంది వేతనాలు పెరిగాయని గుర్తు చేశారు. ప్రస్తుతం వారి రెగ్యులర్ కోసం పోరాటం నిర్వహిస్తున్నామన్నారు. అప్రెంటీస్ విధానం రద్దు కోసం నాడు జరిపిన పోరాటాన్ని గుర్తు చేశారు. ఇలా అనేక సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తున్న పిడిఎఫ్ అభ్యర్థులను గెలిపించుకోవాలన్నారు. మరో ఎంఎల్‌సి ఐవి మాట్లాడుతూ గోపీమూర్తిని గెలిపించడం అంటే పిడిఎఫ్‌ను గెలిపించడమే అన్నారు. 2007 నుంచి 13 మంది ఎంఎల్‌సిలు 23 సార్లు గెలవడం ఈ రాష్ట్ర చరిత్రలో నిలిచిపోతుందన్నారు. ప్రజా ఉద్యమం చరిత్ర ఉన్న అభ్యర్థులే పోటీలో ఉంటున్నారన్నారు. బూర్జువా పార్టీలకు ప్రత్యామ్నాయంగా పిడిఎఫ్ పని చేస్తుందన్నారు.

టీచర్స్ ఎంఎల్‌సి అభ్యర్థి బి.గోపీమూర్తి మాట్లాడుతూ సాబ్జీ మృతితో ఉప ఎన్నిక జరుగుతున్న తరుణంలో తనను గెలిపించి ఆయనకు ఘనమైన నివాళులు అర్పించాలన్నారు. కార్పొరేట్ శక్తులకు వ్యతిరేకంగా పోటీ చేస్తున్న తనను అందరూ సంఘటితమై బలపర్చాలన్నారు. విద్యారంగం, ఉద్యోగ, ఉపాధ్యాయులు, ప్రజాసమస్యలపై గళమెత్తేది పిడిఎఫ్ ఎంఎల్‌సిలు మాత్రమే అని గుర్తు చేశారు. కాంట్రాక్ట్ లెక్చరర్లు, గెస్ట్ లెక్చరర్ల పక్షాన పోరాడతామన్నారు. శ్రమ దోపిడీకి గురవుతున్న ప్రయివేటు టీచర్ల సమస్యలపైనా ఉద్యమిస్తామన్నారు. యుటిఎఫ్ సీనియర్ నాయకులు చిట్టిబాబు మాట్లాడుతూ మనకోసం, ప్రజల కోసం పని చేస్తున్న పిడిఎఫ్ ఎంఎల్‌సిలను గెలిపించుకోవాలన్నారు. లెక్చరర్ల అసోసియేషన్ రాష్ట్ర నాయకులు గాంధీ మాట్లాడుతూ ఎటువంటి ప్రలోభాలకు గురికాకుండా పిడిఎఫ్ అభ్యర్థిని గెలిపించుకోవాలన్నారు. ప్రజల కోసం పనిచేసే వారిని చట్టసభలకు పంపించాలని పిలుపునిచ్చారు. సిఐటియు రాష్ట్ర నాయకులు సుబ్బరావమ్మ మాట్లాడుతూ కుల, మత ప్రాంతీయ రాజకీయాలకు అతీతంగా పిడిఎఫ్ ఎంఎల్‌సిలు పనిచేస్తున్న తీరు ప్రశంసనీయమన్నారు. సిఐటియు రాష్ట్ర అధ్యక్షులు ఎవి.నాగేశ్వరరావు మాట్లాడుతూ సిఐటియుగా, రాష్ట్ర ప్రభుత్వ కాంట్రాక్ట్ ఉద్యోగుల సంఘం తరపున గోపీమూర్తికి తమ సంపూర్ణ మద్దతును ప్రకటిస్తున్నామన్నారు. ఎపిటిఎఫ్ నాయకులు వెంకట్రావు మాట్లాడుతూ పిడిఎఫ్ ఎంఎల్‌సిల గెలుపునకు ఎపిటిఎఫ్ కట్టుబడి ఉందన్నారు. కెవిపిఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎ.మాల్యాద్రి మాట్లాడుతూ గోపీమూర్తి గెలుపు దాదాపుగా ఖాయమైందన్నారు. ప్రజల పక్షాన నిలిచి మాట్లాడగల శక్తి పిడిఎఫ్‌కే ఉందన్నారు. కాంట్రాక్టు లెక్చరర్స్ అసోసియేషన్ రాష్ట్ర నాయకులు జి.మాణిక్యం మాట్లాడుతూ నీతి, నిజాయితీ నిబద్ధత గల వ్యక్తులు మాత్రమే పిడిఎఫ్ ఎంఎల్‌సిలుగా పని చేస్తున్నారన్నారు. ఈ సభలో యుటిఎఫ్ కాకినాడ జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు నగేష్, చక్రవర్తి, తూర్పుగోదావరి జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు జయకర్, షరీఫ్, కోనసీమ జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు పెంకే వెంకటేశ్వరరావు, సుబ్బారావు, ఏలూరు జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు ఆలీ, రవికుమార్, పశ్చిమగోదావరి జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు విజయరామరాజు, ఎకెవి.రామభద్రం, అల్లూరి సీతారామరాజు జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు విల్సన్, మహేష్, రాష్ట్ర కార్యదర్శులు ఎన్.అరుణకుమారి, జ్యోతిబసు, టి.అన్నారం, ఎపిటిఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు ఉదయ బ్రహ్మం, లెక్చరర్స్ అసోసియేషన్ రాష్ట్ర నాయకులు సురేష్, పాలిటెక్నిక్ కాలేజీల అసోసియేషన్ రాష్ట్ర నాయకులు రాఘవేంద్రారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

కబళిస్తున్న కేన్సర్..!

2023-24లో ఏలూరు జిల్లాలో 1681 కేసులు నమోదు

బాధితుల్లో మహిళలే ఎక్కువ

బ్రెస్ట్, సర్వైకల్ కేన్సర్ కేసులు అత్యధికం

'పశ్చిమ'లోనూ వేగంగా విస్తరిస్తున్న మహమ్మారి

కేన్సర్ నిర్ధారణ పరీక్షలకు వర్తించని ఆరోగ్యశ్రీ

జంక్‌ఫుడ్, ఆహారపు అలవాట్లే కారణమంటున్న వైద్యులు

ప్రజాశక్తి - ఏలూరు ప్రతినిధి

రెండు జిల్లాల్లోనూ కేన్సర్ మహమ్మారి విజృంభిస్తోంది. గతంలో ఎన్నడూ లేనివిధంగా ఏలూరు, పశ్చిమగోదావరి జిల్లాల్లో కేన్సర్ రోగులు భారీగా పెరుగుతున్న పరిస్థితి ఉంది. కేన్సర్ బాధితుల్లో అత్యధికంగా మహిళలే ఉంటున్నట్లు లెక్కలు చెబుతున్నాయి. కేన్సర్ నిర్ధారణకు చేసే పరీక్షలు ఆరోగ్యశ్రీలో వర్తింపజేయకపోవడంతో సామాన్య ప్రజానీకం అధికంగా నలిగిపోతున్నారు. 2023-24 కాలంలో ఏలూరు జిల్లాలో 1,681 కేన్సర్ కేసులు నమోదైనట్లు వైద్య ఆరోగ్యశాఖ లెక్కలు చెబుతున్నాయి. నమోదైన కేసుల్లో మహిళలు 1,264 మంది, పురుషులు 417 మంది ఉన్నారు. బ్రెస్ట్ కేన్సర్ కేసులు 505 ఉండగా, సర్వైకల్ కేన్సర్ కేసులు 31 వరకూ ఉన్నాయి. పశ్చిమగోదావరి జిల్లాలోనూ కేన్సర్ వేగంగా విస్తరిస్తోంది. అక్కడి వైద్యఆరోగ్యశాఖ అధికారులు మాత్రం కేన్సర్ కేసుల లెక్కలు చెప్పని పరిస్థితి ఉంది. నమోదవుతున్న కేన్సర్ కేసులను విశ్లేషించి, ప్రజలకు అవగాహన కల్పించాల్సిన అధికారులు కేన్సర్ కేసుల గురించి సమాచారం చెప్పకుండా దాచడం ఏమిటో అర్థంకాని పరిస్థితి. కేన్సర్ బాధితుల్లో మహిళలు ఎక్కువగా ఉంటున్నారు. బ్రెస్ట్ కేన్సర్ ఎక్కువగా విస్తరిస్తున్న తీరు మహిళలను తీవ్ర ఆందోళనకు గురిచేస్తోంది. మారిన ఆహారపు అలవాట్లు, జంక్ ఫుడ్ వంటివి కేన్సర్ పెరుగుదలకు ఒక కారణంగా వైద్యులు చెబుతున్నారు. వంశపారంపర్యంగా వచ్చే కేసులు కొన్ని ఉంటున్నాయి. ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లాలో ఏలూరులోని వంగాయగూడెంలో మాత్రమే ఒక కేన్సర్ ఆసుపత్రి ఉండేది. ఇప్పుడు భీమవరంలోనూ, ఏలూరు ఆశ్రం ఆసుపత్రిలోనూ కేన్సర్ ఆసుపత్రులు ఏర్పాటయ్యాయి. విజయవాడ, హైదరాబాద్, రాజమండ్రి వంటి ప్రాంతాలకు అనేక మంది రోగులు వెళ్లి వైద్యం చేయించుకుంటున్న పరిస్థితి ఉంది.

సామాన్యులు అధికంగా కుదేలు

కేన్సర్ కారణంగా సామాన్య కుటుంబాలు చితికిపోతున్నాయి. ఆర్థిక భారం మళ్లీ నలిగిపోతున్నారు. పూర్తిగా తగ్గుతుందో, లేదో కూడా చెప్పలేని పరిస్థితి. కొంతమందికి తగ్గినట్లే తగ్గి ఒకటి, రెండేళ్ల తర్వాత మళ్లీ తిరగబెడుతున్న పరిస్థితులు నెలకొన్నాయి. కేన్సర్ ట్రీట్‌మెంట్‌కు సంబంధించిన కీమో, రేడియేషన్, సర్జరీ వంటి వాటికి ఆరోగ్యశ్రీ వర్తిస్తోంది. కేన్సర్ నిర్ధారణ కోసం చేసే పరీక్షలకు మాత్రం ఆరోగ్యశ్రీ వర్తించడం లేదు. కేన్సర్ నిర్ధారణకు బయాప్సీ, మెమోగ్రఫీ, ఐహెచ్‌సి, పెట్‌స్కాన్ వంటి పరీక్షలు చేస్తున్నారు. ఈ పరీక్షలకు దాదాపు రూ.30 వేల వరకూ అవుతోంది. ఈ పరీక్షలన్నీ పూర్తి చేసిన తర్వాత వైద్యులు కేన్సర్‌కు చికిత్స అందిస్తున్నారు. ఆరోగ్యశ్రీలో మాత్రం బయాప్సీ పరీక్షకు సంబంధించిన రూ.6 వేలు మాత్రమే అందిస్తోంది. ఈ పరీక్షలు కాకుండా అయ్యే ఖర్చులు పెద్దఎత్తున ఉంటున్నాయి. దీంతో అధికంగా సామాన్య ప్రజానీకం నలిగిపోతున్నారు. కేన్సర్ నిర్ధారణ పరీక్షలన్నింటికీ ఆరోగ్యశ్రీ వర్తింపజేస్తే రోగులకు ఊరట చేకూరుతుంది.

చిరుద్యోగులు, సామాన్యులు విలవిల

ప్రభుత్వ విభాగాల్లో పనిచేసే చిరుద్యోగులు, సామాన్య కుటుంబాల్లో ఈ కేన్సర్ మహమ్మారి వస్తే ఆయా కుటుంబాలు పడుతున్న ఇబ్బందులు చెప్పలేనంతగా ఉంటున్నాయి. కాంట్రాక్ట్ ఉద్యోగులకు వేతనంతో కూడిన మెడికల్ సెలవులు ఇవ్వడం లేదు. దీంతో కేన్సర్ ట్రీట్‌మెంట్ తీసుకుంటున్నవాళ్లు నెలలు తరబడి వేతనం కోల్పోతున్నారు. మరోపక్క ఖర్చులు తడిసి మోపెడవుతున్నాయి. సామాన్య ప్రజానీకం ఆర్థికంగా తట్టుకోలేక మిన్నకుండిపోతూ ప్రాణాలు విడుస్తున్న పరిస్థితి నెలకొంది. దీర్ఘకాలిక రోగులకు ప్రభుత్వం సామాజిక పింఛన్లను అందిస్తోంది. దీర్ఘకాలంగా వెంటాడే కేన్సర్ రోగులకు మాత్రం పింఛన్ ఇవ్వడం లేదు. కేన్సర్ రోగులకు సైతం పింఛన్ పథకం అమలు చేయాలని బాధితులు కోరుతున్న పరిస్థితి. కేన్సర్‌పై ప్రభుత్వం పెద్దఎత్తున అవగాహన కార్యక్రమాలు నిర్వహించడంతోపాటు ఉచితంగా పరీక్షలు, చికిత్స అందించేలా చర్యలు తీసుకోవాలని అంతా కోరుతున్నారు.

ట్రెయినీ ఐఎఎస్‌ల బృందం పర్యటన

ప్రజాశక్తి - కాళ్ల

ట్రెయినీ ఐఎఎస్ అధికారులకు గ్రామస్థాయి పర్యటన ఎంతో ఉపయోగపడుతుందని డిపిఒ పి.అరుణశ్రీ అన్నారు. ఫీల్డ్‌స్టడీ అండ్ రీసెర్చ్ ప్రోగ్రాం (ఎఫ్ఎస్ఆర్‌పి) 99వ ఫౌండేషన్ కోర్సులో భాగంగా ట్రెయినీ ఐఎఎస్‌లు ఐదుగురు ప్రాతళ్లమెరక గ్రామాన్ని మంగళవారం సందర్శించారు. గ్రామంలో పర్యటించి ప్రజలతో మాట్లాడారు. గ్రామాభివృద్ధి, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ పథకాలు, గ్రామంలో సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వ పాఠశాల, గ్రామ సచివాలయం, విలేజ్ క్లినిక్, రైతుభరోసా, రక్షిత మంచినీటి ట్యాంక్‌లను నిశితంగా పరిశీలించారు. గ్రామీణ ప్రాంతాల్లో పని చేస్తున్న సిబ్బందికి జీతాలు ఎంత ఇస్తున్నారు, అందిస్తున్న సేవలు ఏమిటనేది అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులతో మాట్లాడారు. మత్స్యకారుల స్థితిగతులను పరిశీలించారు. ఉపాధి పనుల పరిశీలన, తాగునీటి చెరువుకు వెళ్లి అక్కడకు నీరు ఎలా వస్తుంది, ఎంతమేర వస్తుంది అనే అంశాలను ఆర్‌డబ్ల్యుఎస్ ఎఇ టి.శ్రీనివాసరావు ద్వారా అడిగి తెలుసుకున్నారు. గ్రామంలోని అంగన్‌వాడీ కేంద్రాన్ని సందర్శించారు. గ్రామంలో తెలుగు సంప్రదాయాలు, గ్రామీణ ప్రాంత సమస్యలపై అధ్యయనం చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచి కంతేటి ఉష శ్రీనివాసరాజు, ఉప సర్పంచి కంతేటి చంద్రావతి సుబ్బరాజు, ఆర్‌డిఒ తరుణ్‌కుమార్‌రెడ్డి, ఎంపిడిఒ జి.స్వాతి, తహశీల్దార్ జి.సుందర్‌సింగ్, గ్రామ కార్యదర్శి బస్వాని ఏసుబాబు, ఎంఇఒలు రవీంద్ర, వెంకటేశ్వరరావు, ఇఒఆర్‌డి ఎంవి.భాస్కరరావు, విఆర్‌ఒ ప్రశాంత్‌కుమార్ పాల్గొన్నారు.

ఉండి: సమాజంలో పరిణామాలను అవగాహన చేసుకుని భవిష్యత్తు లక్ష్యాన్ని నిర్దేశించుకోవాలని ట్రెయినీ ఐఎఎస్‌లు విద్యార్థులకు సూచించారు. మంగళవారం మధ్యాహ్నం మహాదేవపట్నంలో పర్యటించిన ట్రెయినీ ఐఎఎస్‌లు శాండిల్య, ఎస్.సింఘాల్, నితీష్ కుమార్, సుశాంత్ కుమార్, రాజేష్ కుమార్‌లకు సర్పంచి వనమా నాగ వెంకట సుబ్బలక్ష్మి శ్రీనివాస్, జనసేన నియోజకవర్గ ఇన్‌ఛార్జి జుత్తిగ నాగరాజు ఆధ్వర్యంలో స్వాగతం పలికారు. విద్యార్థులతో ముచ్చటించిన ట్రెయినీ ఐఎఎస్‌లు మాట్లాడారు. గ్రామంలోని సమస్యల గురించి ప్రజలను అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో డిఎల్‌డిఒ జోషిరెడ్డి, ఎంపిడిఒ ఎస్.రవీంద్ర, తహశీల్దార్ కె.నాగార్జున, మండల విస్తరణాధికారి వెంకటరెడ్డి, ఆర్ఐ రేవు కార్తీక్, పంచాయతీ కార్యదర్శి కేశిరెడ్డి గోపాలకృష్ణ, విఆర్‌ఒ ఎస్.చిన్నారావు పాల్గొన్నారు.

భీమవరం: సివిల్ సర్వీసెస్‌కు ఎంపికై ఫీల్డ్ స్టడీ రీసెర్చ్ ప్రోగ్రాంలో భాగంగా జిల్లాకు కేటాయించిన పది మంది ట్రెయినీ సివిల్ సర్వీసెస్ అధికారులు మంగళవారం కలెక్టరేట్‌లో జెసి టి.రాహుల్ కుమార్‌రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా జిల్లా నైసర్గిక స్వరూపం, విస్తీర్ణం, మండలాలు, జనాభా, ప్రధాన పంటల సాగు, వివిధ శాఖల్లో అమలు జరుగుతున్న సంక్షేమాభివృద్ధి కార్యక్రమాల గురించి జెసి శిక్షణ అధికారులకు తెలిపారు. ఈ సందర్భంలో శిక్షణలో భాగంగా జిల్లాకు వచ్చిన ట్రెయినీ సివిల్ సర్వీస్ అధికారులు ముస్సోరీ ట్రెయినింగ్ సెంటర్లో నేర్చుకున్న విషయాలను జెసితో ముచ్చటించారు. శిక్షణను విజయవంతంగా పూర్తి చేసుకోవడంతోపాటు, క్షేత్రస్థాయి విషయాలపై పూర్తి అవగాహన ఏర్పాటు చేసుకోవాలన్నారు. వారి వెంట శిక్షణాధికారుల బృందం నోడల్ అధికారి ఆర్‌డిఒ ప్రవీణ్ కుమార్ రెడ్డి ఉన్నారు

రైస్‌మిల్లుల్లో ధాన్యం అమ్ముకోవచ్చు

జాయింట్ కలెక్టర్ రాహుల్‌కుమార్‌రెడ్డి

ప్రజాశక్తి - భీమవరం

ధాన్యం కొనుగోలు కేంద్రాల ద్వారా రైతులు ఎంపిక చేసుకున్న మిల్లుల్లో ధాన్యాన్ని అమ్ముకునేందుకు ప్రభుత్వం వెసులుబాటు కల్పించిందని, దీనిపై రైతులకు అవగాహన కల్పించాలని జాయింట్ కలెక్టర్ టి.రాహుల్‌కుమార్‌రెడ్డి తెలిపారు. మంగళవారం స్థానిక కలెక్టరేట్‌లో జిల్లా ధాన్యం సేకరణ కమిటీ సభ్యులతో ధాన్యం కొనుగోలుపై ఆయన సమీక్షించారు. రైతులకు ఎటువంటి ఇబ్బందులూ కలగకుండా రైతుసేవా కేంద్రాల ద్వారా ధాన్యం కొనుగోళ్లు వేగవంతం చేయాలన్నారు. ధాన్యం కొనుగోలు, రవాణా, గోనె సంచుల వివరాలన్నీ ఆన్‌లైన్‌లో పొందుపర్చాలన్నారు. ధాన్యంతో మిల్లు వద్దకు వచ్చిన వాహనాలను తక్కువ సమయంలో దిగుమతి చేసేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. రైతులకు ఏదైనా సమస్య ఎదురైతే జిల్లా కలెక్టరేట్లో వివిధ శాఖల సమన్వయంతో ఏర్పాటు చేసిన జిల్లా స్థాయి కంట్రోల్ రూమ్ నెం.8121676653ను సంప్రదించాలని కోరారు. ఈ సమీక్షలో జిల్లా సివిల్ సప్లయిస్ మేనేజర్ టి.శివరాంప్రసాద్, జిల్లా వ్యవసాయ శాఖాధికారి జెడ్.వెంకటేశ్వరరావు, జిల్లా సహకార శాఖాధికారి ఎం.నాగరాజు, జిల్లా రవాణా శాఖాధికారి పి.ఉమామహేశ్వరరావు, ఎఎస్‌ఒ శివశంకర్, జిల్లా రైస్‌మిల్లర్స్ అసోసియేషన్ అధ్యక్షులు సామంతపూడి శ్రీరామరాజు, కార్యదర్శి కొత్త శ్రీనివాస్, డిస్ట్రిక్ట్ ప్యాడీ ప్రొక్యూర్‌మెంట్ సభ్యులు పాల్గొన్నారు.

ట్రూఅప్ ఛార్జీల పేరుతో భారం

ఆకివీడు : మాట్లాడుతున్న తవిటినాయుడు

ప్రజాశక్తి - ఆకివీడు

విద్యుత్ ఛార్జీలు పెంచడం లేదంటూ ట్రూఅప్ ఛార్జీల పేరిట వినియోగదారులపై భారం మోపడం నిలువెల్లా మోసగించడమేనని సిపిఎం పట్టణ కార్యదర్శి కె.తవిటినాయుడు అన్నారు. ప్రజాపోరు పేరిట సిపిఎం చేపట్టిన యాత్ర మంగళవారం స్థానిక 14వ వార్డులో సాగింది. పట్టణ కమిటీ సభ్యురాలు సందక ఉదయకుమారి మాట్లాడుతూ మహిళలపై పెరిగిపోతున్న అఘాయిత్యాలను ఆపాలన్నారు. మద్యం అమ్మకాలను నియంత్రించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో నాయకులు పెంకి అప్పారావు, డోకల లక్ష్మి, బొడ్డుపల్లి రాంబాబు, బివి.వర్మ, సందక సూరిబాబు, గోపిశెట్టి రాణి, బొక్కా కళ్యాణి, పంపన కృష్ణవేణి, షేక్ వలీ తదితరులు పాల్గొన్నారు.

భీమవరం: పట్టణంలో మంగళవారం ప్రజాపోరు కార్యక్రమం నిర్వహించారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజలపై వేస్తున్న భారాలను వివరించి కరపత్రాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా పట్టణ కార్యదర్శి ఎం.వైకుంఠరావు మాట్లాడుతూ ఈ నెల 15న కలెక్టరేట్ వద్ద ధర్నాను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో నాయకులు డి.త్రిమూర్తులు, వీరయ్య, మేరీ, యోహాను, గాంధీనగర్ ప్రజలు పాల్గొన్నారు.

యలమంచిలి: ప్రజా సమస్యలు పరిష్కరించాలని ఈ నెల 14న తహశీల్దార్ కార్యాలయం వద్ద చేపట్టిన ధర్నాను జయప్రదం చేయాలని సిపిఎం మండల కార్యదర్శి కానేటి బాలరాజు, జిల్లా కమిటీ సభ్యులు బాతిరెడ్డి జార్జి మాట్లాడారు. చించినాడ, కలగంపూడి, నార్నిమెరక, కట్టుపాలెం తదితర గ్రామాల్లో కరపత్రాలు పంచారు. నాయకులు యడ్ల మోహన్‌రావు, గొల్ల ఏడుకొండల శ్రీనివాస్, ఎం.ఆంజనేయులు, తెన్నేటి స్టాలిన్, ముస్కాడి జయశ్రీ, చెట్టిమి నాగమణి పాల్గొన్నారు.

ఉండి: నిత్యావసరాల ధరలను అదుపు చేయాలని సిపిఎం మండల కార్యదర్శి ధనికొండ శ్రీనివాస్ డిమాండ్ చేశారు. మంగళవారం యండగండిలో ప్రజాపోరు యాత్ర నిర్వహించారు. కార్యక్రమంలో నేతలు కిలారి తవిటినాయుడు, వీరవల్లి త్రిమూర్తులు, రావాడ నాగభూషణం, తాడి కుమార్, శివలంక శ్రీనివాస్, కందికట్ల కొండరాజు, పెనుమాల సీతయ్య పాల్గొన్నారు.

పెనుగొండ: ట్రూఅప్ ఛార్జీల పేరుతో పెంచిన విద్యుత్ ఛార్జీలను వెంటనే ఉపసంహరించాలని కోరుతూ ఈ నెల 14న తహశీల్దార్ కార్యాలయం వద్ద ధర్నాలో పాల్గొనాలని సిపిఎం ఆధ్వర్యాన విస్తృత ప్రచారం నిర్వహించారు. ప్రజాపోరు యాత్రల్లో భాగంగా మంగళవారం పెనుగొండ, దొంగగూడెం, సిద్ధాంతం, చెరువుపేట, కరెంటు ఆఫీస్ కాలనీల్లో ఇంటింటా ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి షేక్ పాదుషా, సిద్ధాంతం గ్రామ కార్యదర్శి కప్పల రత్నరాజు తదితరులు పాల్గొన్నారు.

భీమవరం టౌన్: సీసీ, ఆర్‌అండ్‌బి రోడ్ల మరమ్మతులు చేయాలని, డ్రెయినేజీ నిర్మాణాలు చేపట్టాలని సిపిఎం మండల కన్వీనర్ ఇంజేటి శ్రీనివాస్ డిమాండ్ చేశారు. మంగళవారం మండలంలోని దెయ్యాలతిప్పలో ప్రజాపోరు యాత్ర నిర్వహించారు. అనంతరం నాగేంద్రపురం, నాగిడిపాలెంలో కరపత్రాలు పంపిణీ చేశారు. 15న కలెక్టరేట్ వద్ద ధర్నాలో ప్రజలంతా పాల్గొనాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో తిరుమాని నాగేశ్వరరావు, వాటాల పెద్దిరాజు, తిరుమాని సూర్యనారాయణ, చింతా రాజేష్, టి.రవి, పట్టెం శుభకరరావు పాల్గొన్నారు.

జాతీయస్థాయి పోటీలకు నరసాపురం విద్యార్థిని

ప్రజాశక్తి - నరసాపురం

ఈ నెల 9, 10 తేదీల్లో కడప జిల్లా కమలాపురంలో జరిగిన 68వ రాష్ట్రస్థాయి స్కూల్ గేమ్స్ అండర్-14 బాల, బాలికల రగ్బీ పోటీల్లో మండలంలోని తూర్పుతాళ్లు హైస్కూల్ విద్యార్థులు ఆరుగురు పాల్గొన్నారని హెచ్ఎం డి.అనిల్‌కుమార్ తెలిపారు. ఈ పోటీల్లో ఎనిమిదో తరగతి చదువుతున్న మేడిది డింపుల్ శ్రీజ జాతీయస్థాయి పోటీలకు ఎంపికైనట్లు ఆయన తెలిపారు. త్వరలో బీహార్ రాష్ట్రం పాట్నాలో జరిగే పోటీలకు మన రాష్ట్రం నుంచి శ్రీజ పాల్గొంటుందని వివరించారు. ఈ సందర్భంగా నిర్వహించిన అభినందన సభలో వీరికి శిక్షణ ఇచ్చిన పీడీ అడపా రామకృష్ణను స్కూల్ పేరెంట్స్ కమిటీ ఛైర్మన్, స్కూల్ సిబ్బంది, గ్రామస్తులు అభినందించారు.

పాఠశాలను చెత్తకుప్పగా మార్చొద్దు : ఎస్ఎఫ్ఐ

ప్రజాశక్తి - ఆకివీడు

పాఠశాలను చెత్త కుప్పగా మార్చొద్దంటూ ఎస్ఎఫ్ఐ నేతలు విమర్శించారు. మంగళవారం విద్యార్థులతో కలిసి ఎస్ఎఫ్ఐ నేతలు పాఠశాల వద్ద నిరసన తెలిపారు. స్థానిక జిల్లా పరిషత్ హైస్కూల్ క్రీడా ప్రాంగణంలో రెండు రోజుల నుంచి చెత్త డంపింగ్ చేస్తున్నారు. సోమవారం సాయంత్రం మొదలుపెట్టిన డంపింగ్ మంగళవారం ఉదయం కూడా సాగింది. ఈ క్రమంలో నేతలు రెండు చెత్త ట్రాక్టర్లను అడ్డుకున్నారు. పాఠశాల గేట్లు వేయించి ఎట్టి పరిస్థితుల్లో లోపలికి అంగీకరించేది లేదని చెప్పారు. దీంతో చెత్తను హైస్కూల్ ప్రాంగణం బయట ప్రహరీ వద్ద జాతీయ రహదారి పక్కన వేసి వెళ్లిపోయారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి టి.ప్రసాద్ మాట్లాడుతూ క్రీడా మైదానం అభివృద్ధి పేరుతో చెత్తతో పూడ్చడం హేయమైన చర్య అన్నారు. తహశీల్దార్, సిహెచ్‌సి వద్ద దింపిన చెత్త మొత్తాన్ని పాఠశాల క్రీడా ప్రాంగణానికి తరలించే ప్రయత్నం చేస్తున్నారన్నారు. విద్యార్థులకు ఆరోగ్యకరమైన వాతావరణాన్ని కల్పించాల్సిన ప్రభుత్వం వాళ్లని అనారోగ్యం పాలు చేసే విధంగా చెత్తను పాఠశాల ప్రాంగణంలో డంపు చేయడం దుర్మార్గమన్నారు. చెత్త డంపింగ్ ఆపాలని, లేకుంటే విద్యార్థులు, తల్లిదండ్రులు, ప్రజా సంఘాలతో కలిసి పెద్ద ఎత్తున పోరాటం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థి కార్యకర్తలు హేమంత్, సాయి ఫణి, వసంత్, అలాగే డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి గేదెల ధనుష్ పాల్గొన్నారు.

హెచ్‌పి గ్యాస్ సేల్స్ ఆఫీసర్‌పై చర్యలు తీసుకోవాలి

ప్రజాశక్తి - తణుకు

హెచ్‌పి గ్యాస్ జిల్లా సేల్స్ ఆఫీసర్ కార్మిక వ్యతిరేక విధానాల వల్ల కార్మికులు ఉపాధి కోల్పోతున్నారని సిఐటియు జిల్లా కార్యదర్శి పివి.ప్రతాప్ విమర్శించారు. మంగళవారం స్థానిక హెచ్‌పి గ్యాస్ సుబ్బారావు అండ్ కో కంపెనీ వద్ద సేల్స్ ఆఫీసర్ వెంకటేశ్వర్లు వల్ల కార్మికులు ఉపాధి కోల్పోవడాన్ని నిరసిస్తూ సిఐటియు ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రతాప్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వ ఆదేశాలు ప్రకారం అంటూ కార్మికులు ఉపాధి దెబ్బతీస్తున్న సేల్స్ ఆఫీసర్‌పై చర్యలు తీసుకోవాలన్నారు. గ్యాస్ కార్మికులకు ఎందుకు కనీస వేతనాలు, పిఎఫ్, ఇఎస్ఐ వంటివి అమలు చేయడం లేదని ప్రశ్నించారు. సేల్స్ ఆఫీసర్ ఆయనకు నచ్చిన వారిని ట్రాన్స్‌ఫర్ చేయడం చేస్తున్నారని తెలిపారు. కార్మిక వ్యతిరేక విధానాలు ఆపకపోతే జిల్లా వ్యాప్తంగా ఆందోళన చేపడతామని ప్రతాప్ హెచ్చరించారు. కార్యక్రమంలో సిఐటియు నాయకులు గార రంగారావు, ముత్యాలరావు, పద్మారావు, ప్రసాద్, పాపారావు, సింహాచలం, రవితేజ, శ్రీనివాస్, ఈశ్వరరావు, ధర్మారావు, సుగుణరావు పాల్గొన్నారు.

ఆచంటలో భారీ వర్షం

ఆచంట: అల్పపీడన ప్రభావంతో మంగళవారం ఉదయం ఆకాశం ఒక్కసారిగా మేఘావృతమై భారీ వర్షం కురిసింది. ఆచంట, కొడమంచిలి, పెదమల్లం, కోడేరు తదితర గ్రామాల్లో అర గంటపాటు భారీ వర్షం కురవడంతో పలు ప్రధాన రహదారులతో సహా పల్లపు ప్రాంతాల్లో వర్షపు నీరు చేరింది. ఆచంట కచేరి సెంటర్లో మార్టేరు-ఆచంట ఆర్‌అండ్‌బి ప్రధాన రహదారి నీట మునగడంతో ద్విచక్ర వాహనదారులు, పాదచారులు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. ఆచంట కచేరీ సెంటర్, కాపుల వీధి, బ్రాహ్మణుల వీధి, ఆచంట పెద్దపేట, చినపేట తదితర గ్రామాల్లో సుమారు రెండు అడుగుల మేర వర్షపు నీరు నిలిచిపోయింది.

'టిడిపిలో కష్టపడినవారికి న్యాయం'

తాడేపల్లిగూడెం: టిడిపిలో కష్టపడిన కార్యకర్తలకు న్యాయం జరుగుతుంది అనేదానికి నిదర్శనం నాకు ఆర్యవైశ్య కార్పొరేషన్ డైరెక్టర్ ఇవ్వడమేనని పద్మనాభుని మురళి పేర్కొన్నారు. ఎన్నో ఏళ్లుగా పార్టీ కోసం నిబద్ధతతో కష్టపడిన నాకు ఆర్యవైశ్య కార్పొరేషన్ డైరెక్టర్‌గా ఎంపిక చేసిన సిఎం చంద్రబాబునాయుడు, మంత్రి నారా లోకేష్, ఎంపికకు సహకరించిన తాడేపల్లిగూడెం నియోజకవర్గ ఇన్‌ఛార్జి వలవల బాబ్జికి, ఎంఎల్‌ఎ బొలిశెట్టి శ్రీనివాస్, నరసాపురం ఎంపీ, కేంద్రమంత్రి భూపతి రాజు శ్రీనివాస్ వర్మ, టిడిపి జిల్లా అధ్యక్షులు మంతెన రామరాజు, ఆర్యవైశ్య కార్పొరేషన్ ఛైర్మన్ గుండి రాకేష్ తదితరులకు ధన్యవాదాలు తెలిపారు. మురళీ గతంలో వాసవీ క్లబ్ మెంబర్, ఆర్యవైశ్య సంఘం కార్యవర్గ సభ్యులు, బాపూజీ ఆదర్శ యూత్ అసోసియేషన్ అధ్యక్షునిగా, టిడిపి జిల్లా యూత్ ఉపాధ్యక్షుడిగా, టిడిపి జిల్లా కార్యనిర్వాహక కార్యదర్శిగా, ప్రపంచ ఆర్యవైశ్య మహాసభ సెక్రటరీగా టిడిపి వాణిజ్య విభాగం కార్యనిర్వాహక కార్యదర్శిగా బాధ్యతలు నిర్వహించారు.

అభివృద్ధి అంతంతమాత్రమే : సిపిఎం

పతాకాన్ని ఆవిష్కరిస్తున్న కృష్ణమూర్తి

మొగల్తూరు: సిపిఎం ఎనిమిదో మండల మహాసభ స్థానిక పుచ్చలపల్లి సుందరయ్య భవనంలో మంగళవారం నిర్వహించారు. సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కవురు పెద్దిరాజు, పట్టణ కార్యదర్శి ముచ్చర్ల త్రిమూర్తులు హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. మొగల్తూరులో పుట్టి పెరిగి ఎందరో వివిధ రంగాల్లో రాణిస్తున్నారని, అయితే మొగల్తూరు అభివృద్ధి మాత్రం అంతంత మాత్రంగానే ఉందని తెలిపారు. మొగల్తూరులో డ్రెయినేజీ, మొగల్తూరు - వెంప రోడ్డు అధ్వానంగా ఉందన్నారు. ముందుగా పార్టీ పతాకాన్ని సిపిఎం నాయకులు పొదిలి కృష్ణమూర్తి ఆవిష్కరించారు. కార్యక్రమాల్లో నాయకులు సాంబమూర్తి ఎడ్ల చిట్టిబాబు, వీర పాండురంగారావు, కె.నాగరాజు పాల్గొన్నారు.

సోలార్ రూఫ్ కోసం 8 వేల దరఖాస్తులు

ప్రజాశక్తి - నరసాపురం

జిల్లాలో పిఎం సూర్య ఘర్ యోజన పథకంలో భాగంగా సోలార్ రూఫ్ కోసం ఎనిమిది వేల దరఖాస్తులు చేసుకున్నట్లు ఇపిడిసిఎల్ ఎస్ఇ ఆలపాటి రఘునందన్ బాబు అన్నారు. మంగళవారం పట్టణంలో ట్రాన్స్కో ఆధ్వర్యంలో నిర్వహించిన సోలార్ వినియోగదారుల అవగాహన సదస్సుకు ఆయన ముఖ్య అతిథిగా విచ్చేశారు. సోలార్ ఏర్పాటు చేసుకోవడం వల్ల కలిగే ప్రయోజనాలు, ప్రభుత్వం అందించే రుణాలపై అవగాహన కల్పించారు. అనంతరం ఎస్ఇ విలేకర్లతో మాట్లాడుతూ జిల్లాలోని నరసాపురంలో పిఎం లంక, పాలకొల్లులో ఆగర్తిపాలెం, భీమవరం మండలంలో కొవ్వాడ గ్రామాలను నోడల్ విలేజులుగా ఎంపిక చేశామన్నారు. 500 విద్యుత్ కనెక్షన్లు ఉండే ఈ ప్రాంతాల్లో నూరుశాతం సోలార్ రూఫ్ ఏర్పాటు చేయాలని ప్రతిపాదనలు పంపామన్నారు. ఈ స్కీమ్ విజయవంతమైతే ప్రతి గ్రామానికి ప్రభుత్వం కోటి రూపాయలు జమ చేస్తుందన్నారు. ఇఇ మధుకుమార్ మాట్లాడారు. సమావేశంలో ఎఇలు ప్రభాకరరావు, కె.సుధాకర్, సిబ్బంది పాల్గొన్నారు.

గ్రామీణ్ ఫౌండేషన్ మహిళలకు అండగా నిలవాలి

భీమవరం: మహిళా వ్యవసాయ వ్యాపారవేత్తలకు అండగా నిలిచేందుకు గ్రామీణ్ ఫౌండేషన్ సహాయ సహకారాలు అందించాలని జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి కోరారు. మంగళవారం స్థానిక కలెక్టరేట్లో జిల్లా కలెక్టర్ గ్రామీణ్ ఫౌండేషన్ సంస్థ ప్రతినిధులతో సమావేశమై జిల్లాలో వివిధ చిన్న తరహా పరిశ్రమల వ్యవస్థాపకులను ప్రోత్సహించే దిశగా అందించే సాయంపై చర్చించి మాట్లాడారు. జిల్లాలో షెడ్యూల్డ్ తెగలకు చెందిన యానాది, ఎరుకల కుటుంబాల్లోని మహిళలు ఆర్థికంగా ఎదిగేందుకు అవసరమైన సహాయ సహకారాలను అందించాలన్నారు. జిల్లాలో సుమారు 3.10 కోట్ల ఎస్‌హెచ్‌జి మహిళలు సుమారు రూ.3 వేల కోట్ల రుణాలను పొందుతున్నారని తెలిపారు. జిల్లాలో ఇప్పటికే కొంతమంది మహిళలు కుటీర పరిశ్రమలు, చిన్న తరహా పరిశ్రమల్లో భాగస్వామ్యులుగా ఉన్నారని, ప్రధానంగా జిల్లాలో లేసు అల్లికలు, పిండి వంటలు, పచ్చళ్ళు తయారీ, నరసాపురం, భీమవరం, మొగల్తూరు, యలమంచిలి మండలాలకు చెందిన కొంతమంది మత్స్యకార మహిళలు ఐస్ బాక్సుల ద్వారా పచ్చి చేపల వ్యాపారం తదితరాలు నిర్వహిస్తున్నారని తెలిపారు. సంస్థ చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ భారతి మాట్లాడారు. ఈ సమావేశంలో డిఆర్‌డిఎ పీడీ ఎంఎస్ఎస్ వేణుగోపాల్, గ్రామీణ్ ఫౌండేషన్ సిఇఒ భారతి పాల్గొన్నారు.

మండల అభివృద్ధికి సమగ్ర ప్రణాళిక

తాడేపల్లిగూడెం:తాడేపల్లిగూడెం మండల సమగ్ర అభివృద్ధికి మండల స్థాయి అధికారులు, కార్యదర్శులంతా ప్రణాళికలు సిద్ధం చేసి ఆయా శాఖల పురోగతి సాధించాలని ఎంపిడిఒ ఎం.విశ్వనాథ్, తహశీల్దార్ సునీల్‌కుమార్ సూచించారు. మంగళవారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో రెండు రోజుల మండల స్థాయి అధికారులకు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా అధికారులు ఆయా శాఖలకు సంబంధించిన పరిస్థితిని వివరించడంతోపాటు తీసుకోవాల్సిన జాగ్రత్తలను సూచించారు. ఈ సందర్భంగా గాంధీజీ, అంబేద్కర్ చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి అరుణ్.ప్రసాద్, ఇఒపిఆర్‌డి వెంకటేష్ పాల్గొన్నారు.

14 నుంచి గ్రంథాలయ వారోత్సవాలు

గణపవరం:ఈనెల 14 నుంచి 20వ తేదీ వరకూ పిప్పర గ్రంథాలయంలో జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు నిర్వహిస్తున్నట్లు గ్రంథాలయ అధికారి పామర్తి రంగారావు మంగళవారం తెలిపారు. వారోత్సవాల సందర్భంగా సాహిత్య, సామాజిక, సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు చెప్పారు. విద్యార్థులకు పలు అంశాలపై పోటీలు నిర్వహించి గెలుపొందిన వారికి వారోత్సవాలు ముగింపు సందర్భంగా జరిగే సభలో అందజేస్తామని తెలిపారు.

ఉండి : 57వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలను విజయవంతం చేయాలని గ్రంథాలయ అధికారి జల్లిపూడి వెంకట కృష్ణమూర్తి ఒక ప్రకటనలో పేర్కొన్నారు. నవంబర్ 14న బాలల దినోత్సవాన్ని పురస్కరించుకుని ఉండి శాఖా గ్రంథాలయంలో గ్రంథాలయ వారోత్సవాలు నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు జల్లిపూడి వెంకట కృష్ణమూర్తి తెలిపారు. పుస్తక ప్రదర్శన, ధూమపానం, మాదకద్రవ్యాలపై విద్యార్థులకు అవగాహన సదస్సు, కవి సమ్మేళనం, బాలలకు చిత్రలేఖనం, వ్యాసరచన, వక్తృత్వ పోటీలు, మహిళలకు రంగవల్లులు, అల్లికలు పోటీలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు.

తణుకు : ఎస్‌కెఎస్‌డి మహిళా కళాశాల (డిగ్రీ, పీజీ) అటానమస్ వద్ద 57వ గ్రంథాలయ వారోత్సవాలు ఈనెల 14వ తేదీ నుంచి ప్రారంభం కానున్నాయని కళాశాల ప్రిన్సిపల్ యు.లక్ష్మీనరసింహారావు మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. కళాశాలలో ప్రస్తుతం 21 వేలకుపైగా పుస్తకాలు అందుబాటులో ఉన్నాయని, వీటిని విద్యార్థినులందరూ సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. ఈ నెల 14వ నుంచి 20వ తేదీ వరకూ విద్యార్థినులకు వ్యాసరచన, వక్తృత్వ, డ్రాయింగ్, పుస్తక సమీక్ష, ప్రదర్శన వంటి పోటీలు నిర్వహించి, పోటీల్లో గెలిచిన వారికి బహుమతులు ఇవ్వనున్నట్లు తెలిపారు.

బిసిలకు చట్ట సభల్లో రిజర్వేషన్లు కల్పించాలి

భీమవరం టౌన్:రాష్ట్రంలో సమగ్ర కులగణన జరపాలని, బిసిలకు చట్ట సభల్లో రిజర్వేషన్లు కల్పించాలని జాతీయ బిసి ప్రజా సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు గుండు కాశీ విశ్వేశ్వరరావు అన్నారు. మంగళవారం భీమవరం హోటల్ చంద్రిక ఫంక్షన్ హాల్లో జరిగిన ఆలిండియా బిసి ప్రజావెల్ఫేర్ అసోసియేషన్ సమావేశంలో వెంకటేశ్వరరావు మాట్లాడారు. కేంద్రంలో ప్రత్యేక మంత్రిత్వ శాఖ ఏర్పాటు చేయాలని, విద్యా, ఉద్యోగ రంగాల్లో 50 శాతం రిజర్వేషన్లు కల్పించాలని, స్థానిక సంస్థల రిజర్వేషన్ శాతాన్ని 44 శాతానికి పెంచాలని డిమాండ్ చేశారు. అసోసియేషన్ వర్కింగ్ కమిటీ ప్రెసిడెంట్ నారామణిడి గంగారావు మాట్లాడారు. ముందుగా అసోసియేషన్ వర్కింగ్ కమిటీ ప్రెసిడెంట్‌గా నారామణిడి గంగారావును నియామక పత్రాన్ని అందజేశారు. కార్యక్రమంలో జాతీయ ప్రధాన కార్యదర్శి కురుపాటి రాజు, జాతీయ ఉపాధ్యక్షులు చింతా శ్రీనివాసరావు పాల్గొన్నారు.

బాలింతలకు మానవత సాయం

ఆచంట:ఇటీవల ఉన్న వారిని ఆదుకోవడమే మానవత అన్నివేళలా అందుబాటులో ఉంటుందని సంస్థ అధ్యక్షులు కుక్కల లీలాప్రసాద్ అన్నారు. మానవత ఆధ్వర్యంలో స్థానిక ప్రభుత్వాసుపత్రిలో జవ్వాది జ్యోతిర్మయి, తూర్పుపాలెం, నల్లగొండ సుప్రియ, ఆచంట, చిల్లే కుమారి, కరుగోరుమిల్లి గ్రామాలకు చెందిన ముగ్గురు బాలింతలకు పండ్లు, ఔషధాలు పంపిణీ చేశారు. అనంతరం చిన్నారుల సౌకర్యార్థం బేబీ కిట్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో గౌరవ డైరెక్టర్ కోలోర్ వెంకన్నబాబు, ఛైర్మన్ నంబూరి అంజిబాబు పాల్గొన్నారు.

జస్టిస్ బాలకృష్ణన్‌ను కలిసిన నేతలు

ఆచంట:దళిత క్రైస్తవులకు ఎస్‌సి హోదా కల్పించాలనే ప్రతిపాదనను పరిశీలనాత్మకంగా ముందుకు తీసుకెళ్తున్నట్లు నేషనల్ క్రిస్టియన్ కౌన్సిల్ వ్యవస్థాపక అధ్యక్షులు డాక్టర్ శ్యాంపాల్ అన్నారు. జస్టిస్ కె.జి.బాలకృష్ణన్‌ను నేషనల్ క్రిస్టియన్ కౌన్సిల్ నాయకులు మంగళవారం మర్యాదపూర్వకంగా కలిసినట్లు విలేకరులకు తెలిపారు. ఈ సందర్భంగా నేషనల్ క్రిస్టియన్ కౌన్సిల్ వ్యవస్థాపక అధ్యక్షులు శ్యాంపాల్ అధ్యక్షతన రాష్ట్ర అధ్యక్షులు బి.జార్జ్‌ముల్లర్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బ్రదర్ మనోజ్, రాష్ట్ర కార్యదర్శి రెవ.బి.డేవిడ్ రాజు, అధ్యక్షులు రెవ.ఏ.శ్యాంబాబు సముదయంతో ఆంధ్ర, తెలంగాణ రాష్ట్ర ఎస్సీ బీసీ సి కేటగిరి,వారు ఎదుర్కొంటున్న వివక్షత గూర్చి, క్రైస్తవ శాతం తగ్గించేందుకు ప్రభుత్వం చేస్తున్న కుట్రలను వివరించడం జరిగిందని తెలిపారు.

రహదారుల వెంబడి ఆక్రమణలు తొలగించండి

ప్రజాశక్తి - వీరవాసరం

భవిష్యత్‌లో మౌలిక సదుపాయాల ఏర్పాటు కోసం రహదారుల వెంబడి ఆక్రమణలు తొలగించాలని ఆర్‌డబ్ల్యుఎస్ ఎఇ ఎం.కనకారావు మండల పరిషత్ సమావేశం వేదికగా ప్రజాప్రతినిధులను అభ్యర్థించారు. వీరవాసరం మండల పరిషత్ సమావేశం ఎంపిడిఒ కిరణ్‌కుమార్ ఆధ్వర్యంలో ఎంపిపి వీరవల్లి దుర్గాభవాని అధ్యక్షతన మంగళవారం జరిగింది. ఈ సందర్భంగా ఆర్‌డబ్ల్యుఎస్ ఎఇ మాట్లాడుతూ రహదారుల ఆక్రమణల వల్ల తాగునీటి పైపులైన్ల ఏర్పాటుకు ఆటంకాలు ఏర్పడుతున్నాయన్నారు. రోడ్ల మార్జిన్‌ల వెంబడి పైపులైన్లు ఏర్పాటు చేస్తే భవిష్యత్‌లో రోడ్డు విస్తరణలో భాగంగా పైపులైన్లు రోడ్డు కిందకు వెళ్లిపోతున్నాయన్నారు. దీనివల్ల పైపులైన్ల మరమ్మతులు, ట్యాప్ కనక్షన్లు వేసుకునేందుకు ఆటంకాలు ఎదురవుతున్నాయన్నారు. అండలూరు సమగ్ర రక్షిత నీటి సరఫరా పథకం ద్వారా గతంలో నిర్ణయించిన గ్రామాలకే తాగునీరు సరఫరా పరిమితం చేయాలని, సరఫరా గ్రామాల సంఖ్య పెరిగితే భవిష్యత్‌లో అండలూరుకు తాగునీటి ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుందని ఎంపిటిసి బొల్లెంపల్లి శ్రీనివాస్‌చౌదరి ఆందోళన వ్యక్తం చేశారు. ట్రాన్స్‌కో ఎఇ అప్పారావు మాట్లాడుతూ మండలంలో కరెంట్ ఇబ్బందులు త్వరలోనే తొలగనున్నాయని తెలిపారు. బుదరాయుడుచెరువు వద్ద 130 కెవి మెగా విద్యుత్ స్టేషన్ ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. అలాగే బుదరాయుడుచెరువు ప్రాంతంలో ప్రమాదకరంగా ఉన్న కరంట్ స్తంభాలను తొలగించాలంటూ ఎంపిటిసి పెంటకోట సైదేశ్వరావు ఎఇని కోరడంతో ఆయన సానుకూలంగా స్పందించారు. మండల వ్యవసాయ విస్తరణ అధికారి చిరంజీవి మాట్లాడుతూ రైతులు తమ ధాన్యాన్ని ఏ మిల్లుకు అమ్ముకోవాలో ముందుగానే ఎంపిక చేసుకోవచ్చన్నారు. ఎంపిడిఒ కిరణ్‌కుమార్ మాట్లాడుతూ ప్రస్తుతం ఎంఎల్‌సి ఎన్నికల కోడ్ అమల్లో ఉందన్నారు. అనేక ప్రాంతాల్లో ప్రజాప్రతినిధుల ఫొటోలతో ఫ్లెక్సీలు ఏర్పాటు చేశారని, వాటిని ఏర్పాటు చేసినవారే తొలగించి అధికారులకు సహకరించాలని కోరారు. సమావేశంలో ఎంపిటిసిలు గూడూరి ధనలక్ష్మి, పంజా మంగతాయారు, ఎ.కుటుంబరావు, కడలి నెహ్రూ, సర్పంచులు గూడూరి ఓంకారం, నల్లిమెల్లి వేణుక, అధికారులు పాల్గొన్నారు.

అడిషనల్ ఎస్ఐగా నాగలక్ష్మి

ప్రజాశక్తి - మొగల్తూరు

మొగల్తూరు అడిషనల్ మహిళా ఎస్ఐగా వై.నాగలక్ష్మి మంగళవారం బాధ్యతలు స్వీకరించారు. భీమవరం ట్రాఫిక్ ఎస్ఐగా విధులు నిర్వహిస్తున్న ఆమె మొగల్తూరు స్టేషన్‌కు అడిషనల్ ఎస్ఐగా బదిలీ అయ్యారు.

పారిశుధ్యాన్ని మెరుగుపర్చాలి

ప్రజాశక్తి - మొగల్తూరు

శేరేపాలెంలో డెంగీ జ్వరాలు ఎక్కువగా ఉన్నాయనే సమాచారంతో మొగల్తూరు ప్రభుత్వాసుపత్రి వైద్యులు మంగళవారం కూడా గ్రామంలో ప్రథమ చికత్సా కేంద్రం నిర్వహించారు. మరోవైపు తహశీల్దార్ కె.రాజకిశోర్, ఎంపిడిఒ సిహెచ్ త్రిశూలపాణి గ్రామంలో పర్యటించారు. పారిశుధ్యాన్ని మెరుగుపర్చాలని పంచాయతీ సిబ్బందిని ఆదేశించారు.

కేన్సర్‌పై అవగాహన

పాలకొల్లు రూరల్:లంకలకోడేరు ఆధ్వర్యంలో భగ్గేశ్వరం, పూలపల్లి సచివాలయం వద్ద పొగాకు ఉత్పత్తులు వల్ల కలిగే నష్టాలు, కేన్సర్ లక్షణాలపై అవగాహన కల్పించినట్లు పిహెచ్‌సి వైద్యాధికారి అడ్డాల ప్రతాప్ కుమార్ తెలిపారు. కేన్సర్‌పై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని తెలిపారు. ఈ నెల 14న నుంచి 18 సంవత్సరాల దాటిన ప్రతి పౌరునికీ ఉచితంగా కేన్సర్ పరీక్షలు చేయడం జరుగుతుందని తెలిపారు. కార్యక్రమంలో డాక్టర్ ఎం.నవ్యజీవన్, ఆరోగ్య విస్తరణాధికారి గుడాల హరిబాబు, పిహెచ్‌ఎన్ పి.ఎలిజిబెత్ పాల్గొన్నారు.

బడ్జెట్ అంకెల గారడీ

పెనుమంట్ర:రాష్ట్ర బడ్జెట్ పెద్ద అంకెల గారడీ అని అంబేద్కర్ ఆలోచనా వేదిక రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చవ్వాకుల భరత్ కుమార్ తెలిపారు. ఎస్‌సి కాంపోనెంట్ బడ్జెట్ 2024 - 25కు సంబంధించి బడ్జెట్ అంచనా 18,497.68 కోట్లు కేటాయించినట్లు చెప్పారు. గత బడ్జెట్ అంచనా 20005.22 కోట్లు బడ్జెట్ అంచనా పోలిస్తే 1507.54 కోట్ల రూపాయలు తగ్గించారని తెలిపారు. ఇది కేవలం అంకెల గారడీ తప్ప మరొకటి కాదని తెలిపారు. రాష్ట్రంలో 18 శాతం దళితులు ఉండగా ఆ మేరకు దామాషాగా బడ్జెట్‌లో నిధులు కేటాయించకపోవడం సరైంది కాదన్నారు.

కానిస్టేబుల్ అనిల్ కుమార్‌కు గోల్డ్ మెడల్స్

ఎస్‌పి, డిఎస్‌పి, సిఐ అభినందనలు

ప్రజాశక్తి - తాడేపల్లిగూడెం

రాష్ట్ర మాస్టర్స్ స్విమ్మింగ్ అసోసియేషన్ ఆధ్వర్యంలో రాజమహేంద్రవరంలో ఆదివారం నిర్వహించిన స్విమ్మింగ్ పోటీల్లో తాడేపల్లిగూడెం పోలీస్ స్టేషన్ కానిస్టేబుల్ దార్లంక అనిల్ కుమార్ 25 మీటర్ల ఫ్రీ స్టైల్ విభాగంలో గోల్డ్ మెడల్, 50 మీటర్ల బ్యాక్ స్ట్రోక్ విభాగంలో గోల్డ్ మెడల్, 25 మీటర్లు బ్యాక్ స్ట్రోక్ విభాగంలో గోల్డ్ మెడల్, 100 మీటర్ల బ్యాక్ స్ట్రోక్ విభాగంలో సిల్వర్ మెడల్ గెలుచుకున్నట్లు పట్టణ సిఐ ఎ.సుబ్రహ్మణ్యం తెలిపారు. ఈ మేరకు రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక, సినిమాటోగ్రఫీ మంత్రి కందుల దుర్గేష్ కానిస్టేబుల్ అనిల్‌కుమార్‌ను అభినందించి మెడల్స్ అందజేశారు. రాష్ట్రస్థాయిలో మూడు పథకాలు సాధించిన అనిల్ కుమార్‌ను జిల్లా ఎస్‌పి అద్నాన్ నయీమ్ అస్మీ, డిఎస్‌పి విశ్వనాథ్, సిఐ సుబ్రహ్మణ్యం అభినందించారు.

పంచాయతీలో ప్రత్యేక శిబిరం

ఆచంట:మండలంలోని పెనుమంచిలి పంచాయతీ కార్యాలయం వద్ద మంగళవారం పాలకొల్లు ఎఎస్‌పి ఎవి.నరసింహారావు ఆదేశాల మేరకు పోస్టల్ ఉద్యోగులు ప్రత్యేక శిబిరం నిర్వహించారు. ప్రభుత్వ పథకాలకు సంబంధించి ఎన్‌పిసిఐ అనుసంధానంతో కూడిన బ్యాంక్ ఖాతా తప్పనిసరి చేశారు. రాష్ట్ర ప్రభుత్వం అలాంటి ఖాతా లేనివారికి ఖాతాలు తెరిచే బాధ్యత తపాలా శాఖకు అప్పగించింది. కేవలం ఆధార్ కార్డు, మొబైల్ ఫోన్ తీసుకొని వెళ్తే పోస్టాఫీస్ సిబ్బంది ఇండియా పోస్ట్ పేమెంట్ బ్యాంక్ ఖాతా ఓపెన్ చేస్తారు. ఈ నెల 15వ తేదీ వరకూ అన్ని పోస్టాఫీసుల్లో ఈ ఖాతాకు అవకాశం ఇచ్చినట్లు సిబ్బంది తెలిపారు. కార్యక్రమంలో బి.వీరాంజనేయులు, ఎబిపిఎండి సత్యనారాయణ, పంచాయతీ వెల్ఫేర్ అసిస్టెంట్ జుత్తిగ వెంకన్న పాల్గొన్నారు.

బెల్ట్‌షాప్ నిర్వాహకుని అరెస్టు

ప్రజాశక్తి - పెనుమంట్ర

తణుకు ప్రొహిబిషన్, ఎక్సైజ్ శాఖ బెల్ట్ షాపులపై మంగళవారం విస్తృతంగా జరిపిన దాడుల్లో పెనుమంట్ర మండలం మాముడూరు గ్రామానికి చెందిన వాసంశెట్టి రాంబాబును అరెస్టు చేశారు. గ్రామంలో బెల్టుషాపులు నిర్వహిస్తున్నట్లు వచ్చిన సమాచారం మేరకు బెల్ట్ షాపులపై దాడిచేసి రాంబాబును అదుపులోకి తీసుకున్నారు. అతని వద్ద నుంచి 7 మద్యం బాటిళ్లను స్వాధీనం చేసుకున్నట్లు తణుకు ప్రొహిబిషన్, ఎక్సైజ్ సిఐ ఎస్.మణికంఠ రెడ్డి తెలిపారు. ఈ దాడుల్లో ఎస్ఐలు బి.లక్ష్మి, ఆర్.మధుబాబు, సిబ్బంది పాల్గొన్నారు. బెల్ట్ షాపులు నిర్వహిస్తే సహించేది లేదని, కఠిన చర్యలు ఉంటాయని సిఐ తెలిపారు.

మైనార్టీలకు రూ.4,376 కోట్లు కేటాయింపుపై హర్షం

ప్రజాశక్తి - పెనుమంట్ర

అసెంబ్లీ బడ్జెట్ సమావేశాల్లో రూ.4,376 కోట్లు మైనార్టీల సంక్షేమానికి కేటాయించిన కూటమి ప్రభుత్వానికి మైనార్టీల అందరి తరపున హృదయపూర్వక ధన్యవాదాలు తెలుపుతున్నామని మండలంలోని పలువురు జనసేన జిల్లాస్థాయి మైనార్టీ నాయకులు అన్నారు. ఈ మేరకు మంగళవారం వారు ఇక్కడ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. గత ప్రభుత్వంలో నిర్వీర్యమైన మైనార్టీల సంక్షేమాన్ని, వ్యవస్థను గాడిలో పెట్టేవిధంగా మొదటి బడ్జెట్లోనే రూ.4376 కోట్లు కేటాయించిన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉపముఖ్యమంత్రి పవన్‌కళ్యాణ్, ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్‌కు కూటమి మైనార్టీల తరపున షేక్ ముంతాజ్ బేగం ఆలీ, జనసేన జిల్లా జాయింట్ సెక్రటరీ షేక్ వల్లి, జనసేన జిల్లా జాయింట్ సెక్రెటరీ షేక్ బావాజీ తదితరులు హర్షం వ్యక్తం చేశారు.

గ్రామ కార్యదర్శులకు శిక్షణ

ప్రజాశక్తి - తణుకు రూరల్

గ్రామ పంచాయతీ అభివృద్ధి ప్రణాళిక, మండల పరిషత్ అభివృద్ధి ప్రణాళిక 2025-26 సంవత్సరానికి మెరుగైన సుస్థిరాభివృద్ధి లక్ష్యాల పురోగతి, ప్రణాళికలు వాటి లక్ష్యాలు సాధించేందుకు మండల స్థాయి అధికారులకు, గ్రామ పంచాయతీ కార్యదర్శులకు, కంప్యూటర్ ఆపరేటర్లకు ఈ నెల 14న శిక్షణ తరగతులు నిర్వహిస్తున్నట్లు తణుకు ఎంపిడిఒ ఆర్.లోహిత్ జయ సాగర్ తెలిపారు. ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం ఆరు గంటల వరకూ జరిగే ఈ ఒక్కరోజు శిక్షణ తరగతులకు సిబ్బంది తప్పక హాజరు కావాలన్నారు. ఆధార్ కార్డ్, ఆధార్ కార్డుకి లింక్ అయిన ఫోన్‌నంబర్‌తో సిబ్బంది హాజరు కావాలని ప్రకటన ద్వారా తెలిపారు.

మొబైల్ ఆధార్ సేవలు ఆలస్యం

పెనుమంట్ర:మండలంలో మొబైల్ ఆధార్ సేవలు సంబంధిత శాఖల అధికారుల మధ్య సమన్వయ లోపం వల్ల మంగళవారం పొలమూరు గ్రామంలో ఆలస్యమయ్యాయి. ఉదయం పది గంటలకు వినియోగదారులకు అందుబాటులోకి రావాల్సిన ఆధార్ మొబైల్ సేవలు సంబంధిత సిబ్బంది గది కోసం కొద్దిసేపు, తర్వాత ఇన్వెర్టర్ కోసం కొద్దిసేపు వెతుకులాడుతూ మధ్యాహ్నమైనా సేవలు ప్రారంభించకపోవడంతో స్థానికులు, శివారు గ్రామాల నుంచి వచ్చిన వారు ఇబ్బందులు పడ్డారు.

సమరశీల పోరాటాలకు సన్నద్ధం : ఎఐఎస్‌ఎఫ్

ప్రజాశక్తి - పాలకొల్లు

సమరశీల పోరాటాలకు సన్నద్ధం అవుతున్నామని ఎఐఎస్‌ఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె.శివారెడ్డి తెలిపారు. పట్టణంలోని లయన్స్ క్లబ్ వద్ద ఎఐఎస్‌ఎఫ్ జిల్లా ప్రథమ మహాసభ మంగళవారం నిర్వహించారు. గాంధీ బొమ్మ సెంటర్ నుంచి లయన్స్ క్లబ్ వరకూ వందల మంది విద్యార్థులతో భారీ ర్యాలీ నిర్వహించారు. సభ ఎఐఎస్‌ఎఫ్ జిల్లా అధ్యక్షులు సిహెచ్ సుందర్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా శివారెడ్డి మాట్లాడారు. పొత్తిళ్లలోనే పిడికిలి బిగించి దేశ స్వాతంత్రం కోసం పోరాడిన ఏకైక విద్యార్థి సంఘం ఎఐఎస్‌ఎఫ్ అన్నారు. సాంఘిక సంక్షేమ హాస్టళ్లకు సొంత భవనాలు లేక విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారని, పూర్తిస్థాయిలో మౌలిక సదుపాయాలు కల్పించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సమావేశంలో సంఘం రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రవికుమార్, ఎన్‌ఎఫ్ఐడబ్ల్యు జిల్లా కార్యదర్శి పుష్ప కుమారి పాల్గొన్నారు.

ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభం

ప్రజాశక్తి - పాలకొల్లు రూరల్

మండలంలోని శివదేవునిచిక్కాల, అరట్లకట్ల, ఆగర్రు గ్రామాల్లో ధాన్యం కొనుగోలు కేంద్రాలను కూటమి నాయకులు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఎఒ కె.నాగేశ్వరరావు, వ్యవసాయ అధికారి అడ్డాల పార్వతి, తహశీల్దార్ ఎడ్ల దుర్గా కిషోర్, కోడి విజయభాస్కర్ పాల్గొన్నారు.

కార్మికులకు నూతన వేతన ఒప్పందం అమలు చేయాలి

ప్రజాశక్తి - భీమవరం

రాష్ట్ర పౌర సరఫరాల సంస్థ గోడౌన్‌లో పనిచేస్తున్న కార్మికులకు నూతన వేతన ఒప్పందం వెంటనే అమలు చేయాలని లేనిపక్షంలో సమ్మెకైనా వెనుకాడబోమని సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు బి.వాసుదేవరావు హెచ్చరించారు. ఎస్‌డబ్ల్యు అండ్ సిడబ్ల్యుసి గోడౌన్ కార్మికుల విస్తృత సమావేశం యూనియన్ అధ్యక్షులు సామంతుల ఉదయభాస్కర్ అధ్యక్షతన స్థానిక గోడౌన్ వద్ద మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా వాసుదేవరావు మాట్లాడుతూ 2024 జనవరి నుంచి అమలు కావాల్సిన నూతన వేతన ఒప్పందం ఇంతవరకూ రాష్ట్ర ప్రభుత్వం అమలు చేయలేదని విమర్శించారు. గోడౌన్లో పనిచేస్తున్న కార్మికులకు మౌలిక వసతులు లేవని కనీసం తాగునీరు, మరుగుదొడ్ల సౌకర్యం లేవని విమర్శించారు. ప్రభుత్వం ఇ ప్పటికైనా కార్మికుల సమస్యలపై స్పందించాలని లేనిపక్షంలో ఆందోళన చేస్తామని అన్నారు. అనంతరం నూతన కమిటీ అధ్యక్ష కార్యదర్శులుగా సామంతుల ఉదయ భాస్కర్, బి.వాసుదేవరావుతో పాటు 16 మందితో నూతన కమిటీని ఎన్నుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో బైరెడ్డి రాము, కె.రంగారావు, పొదులాపు రమేష్, శ్రీనివాస్, ఎస్ఎం.శ్రీనివాస్, రాగోలు కృష్ణ, బైరెడ్డి ఆదినారాయణ పాల్గొన్నారు.

ఫాబెర్ ఎయిర్ ఎక్స్‌పర్ట్ షోరూం ప్రారంభం

ప్రజాశక్తి - భీమవరం టౌన్

భీమవరం ఒకటో పట్టణంలోని ఇండియన్ బ్యాంక్ రోడ్డులో నూతన ఫాబెర్ ఎయిర్ ఎక్స్‌పర్ట్ షోరూంను ఎంఎల్‌ఎ పులపర్తి రామాంజనేయులు (అంజిబాబు) మంగళవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 28 ఏళ్లుగా ఫాబెర్ ఇండియాలోనే ప్రజల మన్నలు పొందడం గొప్ప విశేషమన్నారు. నిర్వాహకులు ఉప్పలపాటి ప్రభాకర్ మాట్లాడుతూ రెండు తెలుగు రాష్ట్రాల్లో ఫాబెర్ షోరూంకు ఎంతో ప్రాముఖ్యత ఉందన్నారు. 63 బ్రాంచులు ఉన్నాయని తెలిపారు. కార్యక్రమంలో పోత్తూరి బాపిరాజు, ఆకుల రాజా, గన్నాబత్తుల కుమార్, గన్నాబత్తుల శ్రీనివాస్, సుంకరదాసు, తోట భోగయ్య, మగాపు ప్రసాద్ పాల్గొన్నారు.

నాయీ బ్రాహ్మణ సంఘం అధ్యక్షుడిగా శివప్రసాద్

ప్రజాశక్తి - భీమవరం టౌన్

కరుకువాడ, బేతపూడి గ్రామంలో మంగళవారం జరిగిన నాయీ బ్రాహ్మణ సేవా సంఘం సమావేశంలో సంఘం జిల్లా నూతన అధ్యక్షుడిగా కొడవర్తి శివప్రసాద్‌ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ప్రధాన కార్యదర్శిగా పసుమర్తి శ్రీనివాసును, ప్రచార కార్యదర్శిగా గుమ్ములూరి శ్రీనివాసులు ఎన్నికయ్యారు. కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా జిల్లా రిజిస్టర్ లంక వెంకటేశ్వరరావు, నాయీ బ్రాహ్మణ సంఘం ఉద్యోగులు జిల్లా అధ్యక్షులు ఎంవి.సత్యనారాయణ, బిసి సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు వర్తనపల్లి పల్లికాశీ పాల్గొన్నారు. శివ ప్రసాద్ మాట్లాడారు.

మహారాజశ్రీ పాలకొల్లు ప్రిన్సిపల్ సివిల్ జడ్జి (జూనియర్ డివిజన్) వారి కోర్టులో
I.A.No.497/2024 in O.S.No.201/2017

బిట్వీన్:
సోడదాసి జయలక్ష్మి ...వాది /పిటీషనరు
AND
విప్పర్తి నాగేశ్వరరావు (డైడ్) అండ్ అదర్స్ ...ప్రతివాది /రెస్పాండెంట్సు

టు: 4వ రెస్పాండెంటు:
శ్రీమతి మానుకొండ మాధవి, భర్త: మోహనరావు, తండ్రి: లేటు విప్పర్తి నాగేశ్వరరావు, డో.నెం.1-47, సాక వారి వీధి, మెడపాడు గ్రామం, నేరేడుమిల్లి పోస్టు, యలమంచిలి మండలం, ప||గో||జిల్లా.

పైన తెలిపిన దావా కోర్టులో పెండింగులో ఉండగా 1వ ప్రతివాది విప్పర్తి నాగేశ్వరరావు చనిపోయినందున మిమ్మల్ని వారసులుగా చేర్చమని పిటీషను పెట్టి చాలాసార్లు నోటీసులు పంపినప్పటికీ మీరు ఉద్దేశ్యపూర్వకంగా Avoid చేయుచున్నందున ఈ పత్రికా ప్రకటన ద్వారా పై తెలిపిన దావా **ది.03-12-2024 తేదీకి వాయిదా అయి ఉన్నది. కావున ది.03-12-2024 తేదీ ఉదయం గం||10:30 ని||లకు పై తెలిపిన కోర్టులో మీరు స్వయంగా గాని లేదా అడ్వకేట్ ద్వారా గాని హాజరయ్యి మీ వాదనను తెలియచేయవలెను.** లేని ఎడల గౌరవ కోర్టు వారు మీకు పరోక్షముగా ఆర్డరు జారీ చేయునని తెలియచేయడమైనది.

(శ్రీ కోర్టు వారి ఆర్డరుతో)

పాలకొల్లు, 11-11-24.
శ్రీ బి.శ్రీనివాసరావు
అడ్వకేట్, పాలకొల్లు.

In the Honorable Court of the Additional Senior Civil Judge (Fast Track Court) At Anakapalle.
I.A.88 of 2022 in O.S.9 of 98.

Between:-
K.Atchayyanaidu (died) and others. **...Plaintiffs.**
And:-
K.Suryanarayana (died) and others. **...Defendants.**

Public Notice.

R 80. Kundrapu Anuradha
w/o Late Narasimhamurthy, Hindu, aged 45 years, Anganavadi teacher, BC colony, Pentapadu, Pentapadu Mandal, West Godavari District.
R 81. Kundrapu Vijay Rani
D/o Late Narasimhamurthy, Hindu, aged 25 years, BC colony, Pentapadu, Pentapadu Mandal, West Godavari District.
R 82. Kundrapu Revanth
s/o Late Narasimhamurthy, Hindu, aged 23 years, BC colony, Pentapadu, Pentapadu Mandal, West Godavari District.

The Petitioners have filed the above petition for passing of final decree in terms of the Preliminary decree and the above petition stands posted to **dt.25-11-2024** for your appearance. Hence you are here by directed to appear either personally or through your counsel on that day before the above court, and if you fail to appear on or before **10.30 A.M. on DT.25-11-2024** the matter will be proceeded in your absence.

P.A.NARASIMHAM,
Advocate, Anakapalle.
Cell: 94400 25466.

In The Court Of The Senior Civil Judge (Senior Division) Bhimavaram
E.A.No.128/2023 ; E.P.No.37/2016
O.S.No.209/2015

D.H.R: Katta Padma
J.D.R's: BH. V.Srinivasa Raju (Died) & Others
3rd JDR: Bhupathiraju Bala, W/o. Late Venkata Srirama Raju.
4th JDR: Kalidindi Saritha, W/o. Sai Rama Krishnam Raju, D/o. Late Bhupathiraju Venkata Srirama Raju.
5th JDR: Mantena Vanitha, W/o. Madhu Rama Linga Raju, D/o. Late Bhupathiraju Venkata Srirama Raju.
JDR's 3 to 5 R/o. H.No.7-7-41, Bupathiraju Nagar, Near Agriccultural Market Yard, Kumuda Vari Road, Bhimavaram.

పై నెంబరు అమలు గ్రంధములో చనిపోయిన 1వ జె.డి.ఆర్. స్థాన మిమ్ములను ఎల్.ఆర్.ఎస్. చేయించి ఇ.ఎ.నెం.128/2023 పిటీషను దాఖలు చేసియున్నారు. సదరు పిటీషనులో మీకు నోటీసులు అమలు నిమిత్తం అనేక పర్యాయములు శ్రీ కోర్టు వారి ద్వారాను, రిజిష్టరు పోస్టు ద్వారాను పంపిననూ మీరు ఉద్దేశ్యపూర్వకంగా అందుకొని యుండుట లేరు కాబట్టి మీకు నోటీసులు అమలు నిమిత్తం **ది.26-11-2024 సం||రం తేదీకి వాయిదా వేసినారు. సదరు తేదీన ఉదయం గం||10:30 ని||లకు మీరు స్వయంగా గాని, ప్లీడరు గారి ద్వారా గాని హాజరై మీ ఆక్షేపణలు తెలియపరచుకొనవలెను.** లేని ఎడల మీ పరోక్షమందు తీర్మానించబడునని ఇందు మూలముగా తెలియజేయడమైనది.

RAMANI CASTRO (VARMA)
Bhimavaram, 13-11-24.
Advocate, Bhimavaram.
Cell: 9866124644

మహారాజశ్రీ కొవ్వూరు ప్రిన్సిపల్ సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో
I.A.No.1/2024(LR PETITION)
O.S.No.225/2016

1. వడ్లపట్ల నాగేశ్వరరావు(డైడ్)
2. వడ్లపట్ల లింగేశ్వరరావు వగైరా

...పిటిషనర్లు/వాదులు

మరియు

1. బూరుగుపల్లి సత్యనారాయణ(డైడ్)
2. బూరుగుపల్లి కృష్ణ లీల వగైరా

...రెస్పాండెంట్స్/ప్రతివాదులు

టు.
3వ రెస్పాండెంట్ / ప్రతివాది
నల్లూరి @ బూరుగుపల్లి జ్యోతి, తండ్రి లేటు సత్యనారాయణ, వయస్సు 50, మహిళ, గృహిణి, డోర్ నెం.21-4-2, ఫ్లాట్ నెం.101, రాష్ట్రపతి రోడ్, మెయిన్ రోడ్ తణుకు.

పై నెంబరు పిటిషన్ లో **I.A.No.1/2024in O.S.No.225/2016** పిటిషన్ సంగతులు తెలియజేయు నిమిత్తం 3వ రెస్పాండెంట్ / ప్రతివాది కు కోర్టు ద్వారాను మరియు రిజిస్టర్ పోస్ట్ ద్వారాను ఎన్ని పర్యాయాలు నోటీసులు పంపినప్పటికి సదరు 3వ రెస్పాండెంట్ / ప్రతివాది బుద్ధి పూర్వకముగా avoid చేయుచున్న కారణంగా శ్రీ కోర్టు వారు ఉత్తర్వు ప్రకారం పేపరు ప్రచురణ ద్వారా పిటిషన్ సంగతులు తెలియజేయడమైనది. పై నెంబరు పిటిషన్ లో మీకు ఏమైనా అభ్యంతరములు వున్న యెడల ది. **26-11-2024**వ తేదిన ఉదయం **10.30** ని||లకు శ్రీ కోర్టు వారి ఎదుట మీరు స్వయంగా కానీ ప్లీడరు గారి ద్వారా గాని హాజరై ఏమైనా ఆక్షేపణలు వున్న యెడల తెలియపర్చుకోవచ్చును. లేనియెడల వారి పరోక్షమున తీర్మానించడమగునని ఇందుమూలముగా తెలియజేయడమైనది.

<u>వాయిదా : 26-11-2024</u>

అత్తూరి సత్యనారాయణ
పిటిషనర్లు తరుపు అడ్వకేట్
కొవ్వూరు సెల్.9849847197
ది.04-11-2024 కొవ్వూరు.తూ||గో||జిల్లా

మహారాజశ్రీ ప్రిన్సిపల్ సివిల్ జడ్జి (జూనియర్ డివిజన్)-కమ్-జ్యుడిషియల్ మెజిస్ట్రేట్ ఫస్ట్ క్లాస్ వారి కోర్టులో, నరసాపురం
O.S. No. 227/2023

స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, వీరవాసరం బ్రాంచ్, రిప్రజెంటెడ్ బై ఇట్స్ బ్రాంచ్ మేనేజర్, వీరవాసరం **-వాది**

మరియు

D-1) తొంటా జ్యోతిలక్ష్మి అండ్ అనదర్ **-ప్రతివాదులు**

ప్రతివాదులకు సమన్లు

D-1: తొంటా జ్యోతిలక్ష్మి, W/o. శ్రీనివాసరావు, డోర్ నెం. 5-114, 4వ బ్లాకు, గగ్గిపర్రు, H/o అడవిపాలెం, యలమంచిలి మండలం, ప||గో||జిల్లా.

D-2: తొంటా శ్రీనివాసరావు, S/o. రామారావు, డోర్ నెం. 5-114, 4వ బ్లాకు, గగ్గిపర్రు, H/o అడవిపాలెం, యలమంచిలి మండలం, ప||గో||జిల్లా.

మీరు వాది స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, వీరవాసరం బ్రాంచ్ వారికి చెల్లించవలసిన బాకీ చెల్లించనందున మహారాజశ్రీ నరసాపురం ప్రిన్సిపల్ సివిల్ జడ్జి (జూనియర్ డివిజన్) -కమ్-జుడిషియల్ మెజిస్ట్రేట్ ఆఫ్ ఫస్ట్ క్లాస్ వారి కోర్టులో పై నెంబరు దావా దాఖలు చేసియున్నారు. సదరు దావాలో శ్రీ కోర్టు వారి ద్వారాను, రిజిష్టరు పోస్టు ద్వారాను దావా సమన్లు పంపించిననూ అవి అమలు కానందున ఈ ప్రకటన ద్వారా మీకు తెలియజేయునది ఏమనగా **ది. 14-11-2024 సం||రం తేదీన ఉదయం గం|| 10.30 ని||లకు** మీరు స్వయంగా గాని, ప్లీడరు గారి ద్వారా గాని కోర్టుకు హాజరై మీ ఆక్షేపణలు తెలియజేసుకొనవలెను. లేని యెడల మీ పరోక్షమున సదరు దావా విచారించబడి తీర్మానించబడునని మీకు తెలియచేయడమైనది.

మోచర్ల సత్యకృష్ణ, న్యాయవాది
3-4-10, జంపావారి వీధి
నరసాపురం నరసాపురం-534275, ప||గో||జిల్లా
ది. 26-10-2024 సెల్: 98662 59514

మహారాజశ్రీ ప్రిన్సిపల్ సివిల్ జడ్జి (జూనియర్ డివిజన్)-కమ్-జ్యుడిషియల్ మెజిస్ట్రేట్ ఫస్ట్ క్లాస్ వారి కోర్టులో, నరసాపురం
O.S. No. 137/2023

స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, వీరవాసరం బ్రాంచ్, రిప్రజెంటెడ్ బై ఇట్స్ బ్రాంచ్ మేనేజర్, వీరవాసరం **-వాది**

మరియు

D-1) తొంటా చంద్రకళ అండ్ అనదర్ **-ప్రతివాదులు**

ప్రతివాదులకు సమన్లు

D-1: తొంటా చంద్రకళ, W/o. సూర్యనారాయణ, డోర్ నెం. 3-115, 4వ బ్లాకు, గగ్గిపర్రు, H/o అడవిపాలెం, యలమంచిలి మండలం, ప||గో||జిల్లా.

D-2: వేముల సూర్యవంశీధర్, S/o. చంద్రశేఖర్, డోర్ నెం. 4-109, 4వ బ్లాకు, గగ్గిపర్రు, H/o అడవిపాలెం, యలమంచిలి మండలం, ప||గో||జిల్లా.

మీరు వాది స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, వీరవాసరం బ్రాంచ్ వారికి చెల్లించవలసిన బాకీ చెల్లించనందున మహారాజశ్రీ నరసాపురం ప్రిన్సిపల్ సివిల్ జడ్జి (జూనియర్ డివిజన్) -కమ్-జుడిషియల్ మెజిస్ట్రేట్ ఆఫ్ ఫస్ట్ క్లాస్ వారి కోర్టులో పై నెంబరు దావా దాఖలు చేసియున్నారు. సదరు దావాలో శ్రీ కోర్టు వారి ద్వారాను, రిజిష్టరు పోస్టు ద్వారాను దావా సమన్లు పంపించిననూ అవి అమలు కానందున ఈ ప్రకటన ద్వారా మీకు తెలియజేయునది ఏమనగా **ది. 14-11-2024 సం||రం తేదీన ఉదయం గం|| 10.30 ని||లకు** మీరు స్వయంగా గాని, ప్లీడరు గారి ద్వారా గాని కోర్టుకు హాజరై మీ ఆక్షేపణలు తెలియజేసుకొనవలెను. లేని యెడల మీ పరోక్షమున సదరు దావా విచారించబడి తీర్మానించబడునని మీకు తెలియచేయడమైనది.

మోచర్ల సత్యకృష్ణ, న్యాయవాది
3-4-10, జంపావారి వీధి
నరసాపురం నరసాపురం-534275, ప||గో||జిల్లా
ది. 26-10-2024 సెల్: 98662 59514

మహారాజశ్రీ ప్రిన్సిపల్ సివిల్ జడ్జి (జూనియర్ డివిజన్)-కమ్-జ్యుడిషియల్ మెజిస్ట్రేట్ ఫస్ట్ క్లాస్ వారి కోర్టులో, నరసాపురం
O.S. No. 305/2023

స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, వీరవాసరం బ్రాంచ్, రిప్రజెంటెడ్ బై ఇట్స్ బ్రాంచ్ మేనేజర్, వీరవాసరం **-వాది**

మరియు

D-1) తొంటా విజయదుర్గ అండ్ అనదర్ **-ప్రతివాదులు**

ప్రతివాదులకు సమన్లు

D-1: తొంటా విజయదుర్గ, W/o. కాంతారావు, 4వ బ్లాకు, గగ్గిపర్రు, H/o అడవిపాలెం, యలమంచిలి మండలం, ప||గో||జిల్లా.

D-2: వేముల రాము, S/o. మోహనరావు, డోర్ నెం. 4-120, కొంతేరు, H/o అడవిపాలెం, యలమంచిలి మండలం, ప||గో||జిల్లా.

మీరు వాది స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, వీరవాసరం బ్రాంచ్ వారికి చెల్లించవలసిన బాకీ చెల్లించనందున మహారాజశ్రీ నరసాపురం ప్రిన్సిపల్ సివిల్ జడ్జి (జూనియర్ డివిజన్) -కమ్-జుడిషియల్ మెజిస్ట్రేట్ ఆఫ్ ఫస్ట్ క్లాస్ వారి కోర్టులో పై నెంబరు దావా దాఖలు చేసియున్నారు. సదరు దావాలో శ్రీ కోర్టు వారి ద్వారాను, రిజిష్టరు పోస్టు ద్వారాను దావా సమన్లు పంపించిననూ అవి అమలు కానందున ఈ ప్రకటన ద్వారా మీకు తెలియజేయునది ఏమనగా **ది. 18-11-2024 సం||రం తేదీన ఉదయం గం|| 10.30 ని||లకు** మీరు స్వయంగా గాని, ప్లీడరు గారి ద్వారా గాని కోర్టుకు హాజరై మీ ఆక్షేపణలు తెలియజేసుకొనవలెను. లేని యెడల మీ పరోక్షమున సదరు దావా విచారించబడి తీర్మానించబడునని మీకు తెలియచేయడమైనది.

మోచర్ల సత్యకృష్ణ, న్యాయవాది
3-4-10, జంపావారి వీధి
నరసాపురం నరసాపురం-534275, ప||గో||జిల్లా
ది. 26-10-2024 సెల్: 98662 59514

మహారాజశ్రీ ప్రిన్సిపల్ సివిల్ జడ్జి (జూనియర్ డివిజన్)-కమ్-జ్యుడిషియల్ మెజిస్ట్రేట్ ఫస్ట్ క్లాస్ వారి కోర్టులో, నరసాపురం
O.S. No. 347/2022

స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, వీరవాసరం బ్రాంచ్, రిప్రజెంటెడ్ బై ఇట్స్ బ్రాంచ్ మేనేజర్, వీరవాసరం **-వాది**

మరియు

D-1) తొంటా వెంకటరాజు అండ్ అనదర్ **-ప్రతివాదులు**

ప్రతివాదులకు సమన్లు

D-1: తొంటా వెంకటరాజు, S/o. సత్యవెంకటప్రసాద్, డోర్ నెం. 4-109, 4వ బ్లాకు, గగ్గిపర్రు, H/o అడవిపాలెం, యలమంచిలి మండలం, ప||గో||జిల్లా.

D-2: వేముల సూర్యవంశీధర్, S/o. చంద్రశేఖర్, డోర్ నెం. 4-109, 4వ బ్లాకు, గగ్గిపర్రు, H/o అడవిపాలెం, యలమంచిలి మండలం, ప||గో||జిల్లా.

మీరు వాది స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, వీరవాసరం బ్రాంచ్ వారికి చెల్లించవలసిన బాకీ చెల్లించనందున మహారాజశ్రీ నరసాపురం ప్రిన్సిపల్ సివిల్ జడ్జి (జూనియర్ డివిజన్) -కమ్-జుడిషియల్ మెజిస్ట్రేట్ ఆఫ్ ఫస్ట్ క్లాస్ వారి కోర్టులో పై నెంబరు దావా దాఖలు చేసియున్నారు. సదరు దావాలో శ్రీ కోర్టు వారి ద్వారాను, రిజిష్టరు పోస్టు ద్వారాను దావా సమన్లు పంపించిననూ అవి అమలు కానందున ఈ ప్రకటన ద్వారా మీకు తెలియజేయునది ఏమనగా **ది. 14-11-2024 సం||రం తేదీన ఉదయం గం|| 10.30 ని||లకు** మీరు స్వయంగా గాని, ప్లీడరు గారి ద్వారా గాని కోర్టుకు హాజరై మీ ఆక్షేపణలు తెలియజేసుకొనవలెను. లేని యెడల మీ పరోక్షమున సదరు దావా విచారించబడి తీర్మానించబడునని మీకు తెలియచేయడమైనది.

మోచర్ల సత్యకృష్ణ, న్యాయవాది
3-4-10, జంపావారి వీధి
నరసాపురం నరసాపురం-534275, ప||గో||జిల్లా
ది. 26-10-2024 సెల్: 98662 59514

మహారాజశ్రీ ప్రిన్సిపల్ సివిల్ జడ్జి (జూనియర్ డివిజన్)-కమ్-జ్యుడిషియల్ మెజిస్ట్రేట్ ఫస్ట్ క్లాస్ వారి కోర్టులో, నరసాపురం
O.S. No. 333/2022

స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, వీరవాసరం బ్రాంచ్, రిప్రజెంటెడ్ బై ఇట్స్ బ్రాంచ్ మేనేజర్, వీరవాసరం **-వాది**

మరియు

D-1) పితాని వరలక్ష్మి అండ్ అనదర్ **-ప్రతివాదులు**

ప్రతివాదులకు సమన్లు

D-1: పితాని వరలక్ష్మి, W/o. సత్యనారాయణ, డోర్ నెం. 25-11-11, శంభునిపేట, పాలకొల్లు, ప||గో||జిల్లా.

D-2: వేముల సూర్యవంశీధర్, S/o. చంద్రశేఖర్, డోర్ నెం. 4-109, 4వ బ్లాకు, గగ్గిపర్రు, H/o అడవిపాలెం, యలమంచిలి మండలం, ప||గో||జిల్లా.

మీరు వాది స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, వీరవాసరం బ్రాంచ్ వారికి చెల్లించవలసిన బాకీ చెల్లించనందున మహారాజశ్రీ నరసాపురం ప్రిన్సిపల్ సివిల్ జడ్జి (జూనియర్ డివిజన్) -కమ్-జుడిషియల్ మెజిస్ట్రేట్ ఆఫ్ ఫస్ట్ క్లాస్ వారి కోర్టులో పై నెంబరు దావా దాఖలు చేసియున్నారు. సదరు దావాలో శ్రీ కోర్టు వారి ద్వారాను, రిజిష్టరు పోస్టు ద్వారాను దావా సమన్లు పంపించిననూ అవి అమలు కానందున ఈ ప్రకటన ద్వారా మీకు తెలియజేయునది ఏమనగా **ది. 15-11-2024 సం||రం తేదీన ఉదయం గం|| 10.30 ని||లకు** మీరు స్వయంగా గాని, ప్లీడరు గారి ద్వారా గాని కోర్టుకు హాజరై మీ ఆక్షేపణలు తెలియజేసుకొనవలెను. లేని యెడల మీ పరోక్షమున సదరు దావా విచారించబడి తీర్మానించబడునని మీకు తెలియచేయడమైనది.

మోచర్ల సత్యకృష్ణ, న్యాయవాది
3-4-10, జంపావారి వీధి
నరసాపురం నరసాపురం-534275, ప||గో||జిల్లా
ది. 26-10-2024 సెల్: 98662 59514

మహారాజశ్రీ ప్రిన్సిపల్ సివిల్ జడ్జి (జూనియర్ డివిజన్)-కమ్-జ్యుడిషియల్ మెజిస్ట్రేట్ ఫస్ట్ క్లాస్ వారి కోర్టులో, నరసాపురం
O.S. No. 219/2022

స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, వీరవాసరం బ్రాంచ్, రిప్రజెంటెడ్ బై ఇట్స్ బ్రాంచ్ మేనేజర్, వీరవాసరం **-వాది**

మరియు

D-1) వెలగన సుభాషిణి అండ్ అనదర్ **-ప్రతివాదులు**

ప్రతివాదులకు సమన్లు

D-1: వెలగన సుభాషిణి, W/o. నాగేశ్వరరావు, డోర్ నెం. 7-20, 4వ బ్లాకు, గగ్గిపర్రు, H/o అడవిపాలెం, యలమంచిలి మండలం, ప||గో||జిల్లా.

D-2: వేముల శ్రీనివాస్, S/o. భాస్కరరావు, 4వ బ్లాకు, గగ్గిపర్రు, H/o అడవిపాలెం, యలమంచిలి మండలం, ప||గో||జిల్లా.

మీరు వాది స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, వీరవాసరం బ్రాంచ్ వారికి చెల్లించవలసిన బాకీ చెల్లించనందున మహారాజశ్రీ నరసాపురం ప్రిన్సిపల్ సివిల్ జడ్జి (జూనియర్ డివిజన్) -కమ్-జుడిషియల్ మెజిస్ట్రేట్ ఆఫ్ ఫస్ట్ క్లాస్ వారి కోర్టులో పై నెంబరు దావా దాఖలు చేసియున్నారు. సదరు దావాలో శ్రీ కోర్టు వారి ద్వారాను, రిజిష్టరు పోస్టు ద్వారాను దావా సమన్లు పంపించిననూ అవి అమలు కానందున ఈ ప్రకటన ద్వారా మీకు తెలియజేయునది ఏమనగా **ది. 15-11-2024 సం||రం తేదీన ఉదయం గం|| 10.30 ని||లకు** మీరు స్వయంగా గాని, ప్లీడరు గారి ద్వారా గాని కోర్టుకు హాజరై మీ ఆక్షేపణలు తెలియజేసుకొనవలెను. లేని యెడల మీ పరోక్షమున సదరు దావా విచారించబడి తీర్మానించబడునని మీకు తెలియచేయడమైనది.

మోచర్ల సత్యకృష్ణ, న్యాయవాది
3-4-10, జంపావారి వీధి
నరసాపురం నరసాపురం-534275, ప||గో||జిల్లా
ది. 26-10-2024 సెల్: 98662 59514

మహారాజశ్రీ ప్రిన్సిపల్ సివిల్ జడ్జి (జూనియర్ డివిజన్)-కమ్-జ్యుడిషియల్ మెజిస్ట్రేట్ ఫస్ట్ క్లాస్ వారి కోర్టులో, నరసాపురం
O.S. No. 21/2024

స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, వీరవాసరం బ్రాంచ్, రిప్రజెంటెడ్ బై ఇట్స్ బ్రాంచ్ మేనేజర్, వీరవాసరం **-వాది**

మరియు

D-1) ఆరేపల్లి సుశీల అండ్ అనదర్ **-ప్రతివాదులు**

ప్రతివాదులకు సమన్లు

D-1: ఆరేపల్లి సుశీల, W/o. రాజేశ్వరరావు, డోర్ నెం. 2-137, 4వ బ్లాకు, గగ్గిపర్రు, H/o అడవిపాలెం, యలమంచిలి మండలం, ప||గో||జిల్లా.

D-2: వేముల స్వాతి, D/o. రాజేశ్వరరావు, డోర్ నెం. 4-125, 4వ బ్లాకు, గగ్గిపర్రు, H/o అడవిపాలెం, యలమంచిలి మండలం, ప||గో||జిల్లా.

మీరు వాది స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, వీరవాసరం బ్రాంచ్ వారికి చెల్లించవలసిన బాకీ చెల్లించనందున మహారాజశ్రీ నరసాపురం ప్రిన్సిపల్ సివిల్ జడ్జి (జూనియర్ డివిజన్) -కమ్-జుడిషియల్ మెజిస్ట్రేట్ ఆఫ్ ఫస్ట్ క్లాస్ వారి కోర్టులో పై నెంబరు దావా దాఖలు చేసియున్నారు. సదరు దావాలో శ్రీ కోర్టు వారి ద్వారాను, రిజిష్టరు పోస్టు ద్వారాను దావా సమన్లు పంపించిననూ అవి అమలు కానందున ఈ ప్రకటన ద్వారా మీకు తెలియజేయునది ఏమనగా **ది. 14-11-2024 సం||రం తేదీన ఉదయం గం|| 10.30 ని||లకు** మీరు స్వయంగా గాని, ప్లీడరు గారి ద్వారా గాని కోర్టుకు హాజరై మీ ఆక్షేపణలు తెలియజేసుకొనవలెను. లేని యెడల మీ పరోక్షమున సదరు దావా విచారించబడి తీర్మానించబడునని మీకు తెలియచేయడమైనది.

మోచర్ల సత్యకృష్ణ, న్యాయవాది
3-4-10, జంపావారి వీధి
నరసాపురం నరసాపురం-534275, ప||గో||జిల్లా
ది. 26-10-2024 సెల్: 98662 59514